నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శనివారం డిసెంబర్ 21, 2024 | www.navatelangana.com

హామీలు అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని, గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, నీలకంఠం రాములు, దామెర లక్ష్మిసల్వాజు రామలింగా చారి, చింతపల్లి యాదయ్య, మాడుగుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-దామరచర్ల



రెండు లక్షలు రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే వారి ఎకౌంట్లో రెండు లక్షల రూపాయలు జమ చేయాలని, రెండువిడతల రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో దామరచర్ల తహసీల్దార్‌కి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఎన్నికల ముందు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ అమలు కాలేదని చెప్పారు. రైతులు రుణమాఫీ వస్తదా రాదా అనే సందిగ్ధంలో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ , రైతు సంఘం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు ఎర్ర నాయక్, కోటిరెడ్డి చంద్రకళ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ పాపా నాయక్, వినోద్ నాయకులు దయానంద్, కాజా మొహిదీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే ఆయన్ను బర్తరఫ్ చేయాలని, అతనిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని సామాజిక ప్రజాసంఘాల జిల్లా నాయకులు తుమ్మలవీరారెడ్డి,నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.శుక్రవారం నల్గొండలోని సుభాష్ విగ్రహం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్ షా ఖబడ్దార్..అంబేద్కర్ జిందాబాద్.. రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అమిత్‌షా అహంకార పూరితమైన, తిరస్కార స్వరంతోమాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పిపై చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని, చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ



కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీశైలం, నాయకులు పాలడుగు ప్రభావతి, సయ్యద్‌హాషం, గంజి మురళి, కృష్ణారెడ్డి, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, ఊట్కూరి నారాయణరెడ్డి, పోలె సత్య నారాయణ, వూట్కూరి మధుసూదనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : భారత రాజ్యాంగం మీద, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పడమే కాకుండా,హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు.గట్టుపల్ మండలకేంద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావాల్సిన స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ఇలా అనేక రకాలైన ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ డివిజన్ మాజీ నాయకులు కర్నాటి సుధాకర్, డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ పసుపుల ఏడుకొండలు, నాయకులు శ్రీను, శివ, రాములు, జిల్లాపల్లి శివ, మహేష్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పలు బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద నిరసన అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేడి వాసు, కాంగ్రెస్ నాయకులు ఇల్లెందుల లింగస్వామి, మేడి నవీన్, దండు శంకర్, రేగటి సతీష్, ఇంద్రకంటి లింగస్వామి, కత్తుల స్వామి,దండు భరత్, శంకర్, సిరిపంగి భూపాల్, లోకేష్, తీగల బాలస్వామి పాల్గొన్నారు.

సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా

- రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసాను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందిరా స్వశక్తి మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు లక్ష కోట్ల రూపాయలను ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేస్తామని తెలిపారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు ఎల్పిజి కనెక్షన్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, రెండు లక్షల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతికి రైతు భరోసా కింద సాగులో ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామని, ధరణి అక్రమాలను రూపుమాపి రైతుల కు న్యాయం చేసేందుకు భూమాతను తీసుకువస్తున్నామని, జనవరి 2 నుండి భూభారతి పేరు పై భూదార్ కార్డులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసు కొస్తున్నదని చెప్పారు. త్వరలోనే గ్రామాలలో విఆర్వో వ్యవస్థను తీసుకురానున్నామని ఆయన వెల్లడించారు. సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు , రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం, ఐటిపాములలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయల విలువచేసే సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి నెలకు అదనంగా మూడు నుండి నాలుగు వేల రూపాయల ఆదాయం పొందేలా సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకం తెలంగాణలో ఎక్కడా లేదని, తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఇలాంటి పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో కోరడం జరిగిందని, దీనివల్ల మహిళలు కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటారని తెలిపారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, దీనితో నల్గొండ చుట్టుపక్కల సశ్య శ్యామలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్దిదారులు అందుబాటులో ఉండాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు సర్వే బృందాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ నెల 31 వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారు సర్వే బృందాలకు అందుబాటులో ఉండి వారి ఫొటోతో సహా ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర వివరాలను సమర్పించాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై శుక్రవారం ఆమె జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే నిర్వహించే సమయంలో ఎవరైనా దరఖాస్తుదారు ఇతర ప్రాంతానికి వలస వెళ్లినట్లయితే వాట్సాప్ ద్వారా సమాచారాన్ని తెలియజేసి అందుకు సంబంధించిన రుజువును సర్వే బృందాలు వారి దగ్గర ఉంచుకోవాలని తెలిపారు.ఈ నెల 31 లోగా సర్వే పూర్తి చేయడం జరుగుతుందని అందువల్ల దరఖాస్తుదారులు సర్వే బృందాలకు సహకరించి వారి పూర్తి వివరాలు, ఫోటోలు ఇవ్వాలన్నారు. సర్వే చేసే పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికార బృందాలు తప్పనిసరిగా దరఖాస్తుదారునితో ఇంటిముందు నిలబెట్టి ఒక ఫొటో, ఇండ్ల రూఫ్ కనిపించే విధంగా మరో ఫోటో, ఇంటి లోపల భాగం ఒక ఫొటోను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.సర్వే వివరాలు నమోదు చేసే ఉద్యోగులు తప్పనిసరిగా సర్వేలో అన్ని అంశాలపై అవగాహనతో నింపాలని, తొందరపడి సబ్మిట్ చేయవద్దని,ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే నిర్ధారణ చేసుకున్న తర్వాత అప్లికేషన్లు సమర్పించాలని అన్నారు.దేవరకొండ, మిర్యాలగూడ, చండూరు తదితర డివిజన్లో పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలు, గ్రామాల సర్వేను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకు వచ్చే విషయాన్ని గ్రామాలలో మరోసారి టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో మరోసారి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సెలవులు మంజూరు చేయవద్దని, ముఖ్యంగా అత్యవసరమై అనారోగ్యం పాలైనప్పుడు మాత్రమే ముందస్తు అనుమతితో సెలవులు మంజూరు చేయాలని చెప్పారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, గృహనిర్మాణ పీడీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతు భరోసా రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రైతాంగానికి రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నలగొండ తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతాంగానికి రైతు భరోసా ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదన్నారు.అందరికీ రుణమాఫీ చేసి డబ్బులను రైతులఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన డబ్బులు లేక ప్రయివేట్ అప్పులు తెచ్చి ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.వానకాలం, యాసంగి రెండు పంటలకు ఇవ్వాల్సిన ఎకరాకు రూ.15వేలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు భరోసా నేటికీ అందజేయలేదన్నారు. గత ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించడం వలన వారు ఇంటిబాట పట్టారన్నారు. వారి కన్నా మెరుగ్గా రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ఇలాగే కాంగ్రెస్ వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరు నారాయణరెడ్డి, పట్టణఅధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, రైతుసంఘం నల్లగొండ పట్టణ నాయకులు ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, కల్లు రామకృష్ణారెడ్డి, పాలాది కార్తీక్, సల్లోజు విష్ణుమూర్తి, చెరుపల్లి శివమ్మ, గంటనరసింహ, గనిపల్లి రాములు, టంగుటూరి మునెమ్మ, కర్నాటి శ్రీరంగం, ఆకుల అంజయ్య, మాణిక్యం, మదార్,భీమనపల్లి అంజమ్మ,గూడూరు సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: అప్పు పొందిన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం), రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ పామనుగుండ్ల అచ్చాలు, సీపీఐ(ఎం) మండల నాయకులు నకిరేకంటి రాములు, రైతుసంఘం మండల అధ్యక్షులు లడే రాములు, నాయకులు నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య, గునగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను,ఊడుగు సత్తయ్య , లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు: సీపీఐ(ఎం), రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈరటి వెంకన్న, కొత్తపల్లి నర్సింహ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు భిక్షం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-దామరచర్ల



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. దామరచర్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరైన ఆయన మాట్లాడారు. గతవారం రోజుల నుండి అన్ని గ్రామాలు, పట్టణాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ యొక్క సర్వే పారదర్శకంగా నిర్వహిస్తూ ఇండ్లు లేని నిజమైన పేదలను మాత్రమే లబ్దిదారులుగా ఎంపిక చేయాలని కోరారు. నియోజవర్గానికి సుమారు పదివేల ఇల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులను మరోసారి దరఖాస్తు చేసుకునే విధంగా సౌలభ్యం కల్పించినప్పటికీ మండల స్థాయిలో ఇంతవరకు ఆన్లైన్లో నెట్వర్క్ పనిచేయకపోవడం ద్వారా అనేకమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కావున తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం వీటిపై చర్యలు తీసుకొని పేద ప్రజానీకానికి ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి వినోద్ నాయక్, మండల కమిటీ సభ్యులు కోటిరెడ్డి, పాపా నాయక్, దయానంద్, కాజా మొహిద్దిన్, సుభాని, కాంతారావు ,విజయ్ ,మట్టా రెడ్డి, చంద్రకళ, శాంతమ్మ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్గం

ఎలక్ట్రానిక్ వస్తువులు, నగదు దగ్ధం.. రూ.5 లక్షల విలువైన ఆస్తి నష్టం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని గాంధీనగర్‌లో పురిళ్లు ప్రమాదవశాత్తు దగ్ధం అయ్యింది. ఆ కాలనీకి చెందిన పెయింటర్ సతీష్ అతని భార్య శుక్రవారం కూలి పనులకు వెళ్లారు. ఇద్దరు పిల్లలు కూడా స్కూల్‌కు వెళ్లడంతో ఆ సమయంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి ఇల్లు దగ్ధం అయిపోయింది. ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు లక్ష యాభై వేల రూపాయల నగదు కాలీ బూడిద అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ ఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామ నిర్వహించారు. ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఘటన స్థలాన్ని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పరుశురాములు జిల్లా నాయకుడు కోడి రెక్క మల్లయ్య సందర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఆడిటర్ దయాకర్ స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా పెయింటింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఆ సంఘం మాజీ అధ్యక్షులు మంద రాజు 25 కేజీల బియ్యం అందించారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు నూకలు వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, రామకృష్ణ, కెవిపిఎస్ నాయకులు దైద దేవయ్య, తకెళ్లపల్లి యేసు తదితరులు ఉన్నారు.

భిక్షపతి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన శేఖర్

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుక్రవారం రాపోలు భిక్షపతి శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ మృతుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు భిక్షపతి మృతి పార్టీకి తీసులోటన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. తదనంతరం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాల జంగయ్య (జగన్) రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏపూరి యాదయ్య, ఉపాధ్యక్షుడు బుంగమట్ల సత్తయ్య సింగిల్‌విండో డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్, మాజీ సర్పంచ్ అంజయ్య, గుండు చిన్న కిష్టయ్య కొండూరు నర్సింహ, గుండు రవీందర్, జాజుల భిక్షపతి, పందుల మల్లేష్, మిర్యాల వెంకటయ్య, గురుజా నర్సింహ, గుర్జా బుచ్చయ్య, ఏర్పుల అంజయ్య, జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్, పందుల శివశంకర్, పందుల లింగరాజు, బొడ్డు ఉపేందర్, నల్లవెల్లి సందీప్ పాల్గొన్నారు.

గురుకులాలకు రెగ్యులర్ వార్డులను నియమించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



గురుకులాలకు రెగ్యులర్ వార్డులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న వివిధ గురుకులాలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలకు రెగ్యులర్ వార్డులను నియమించాలనన్నారు. ప్రస్తుతం పాఠాలు చెబుతున్న టీచర్లను వార్డెన్లుగా కేటాయించడం వల్ల విద్యార్థులకు విద్యను అందించడంలో లోపం జరుగుతుందన్నారు అదేవిధంగా గురుకులాల్లో స్కూల్ టైం టేబుల్ మార్చాలని కోరారు చలికాలంలో విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకు పాఠశాలకు వెళ్లడం సాధ్యం కావడం లేదన్నారు ప్రభుత్వం పెంచిన మెనూ ను తమ ఇష్టానుసారంగా విద్యార్థులకు మెనూ ఇవ్వాలని ఆర్డర్ చేయడం సరైన నిర్ణయం కాదన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెరిగిన మెస్ ఛార్జీలను ప్రభుత్వం నిర్దిష్ట మెనూ ను ప్రకటించాలని కోరారు రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు గురుకులాలలో స్కావెంజర్లు లేక శుభ్రత కరువైందన్నారు కావున తక్షణమే ప్రభుత్వం గురుకులాలలో స్కావెంజర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ నాయకులు న్యూమాన్, ప్రసన్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి



ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశల సమస్యల పరిష్కరించడం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆశలకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఎన్నికల మెనీ వేస్ట్ లో పొందుపరిచి ఆశల ఓట్లతో కాంగ్రెస్ అధికారులకు వచ్చింది కానీ ఆశల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదని అన్నారు. ఆశల సమస్యలు పరిష్కారం కోసం 2024 డిసెంబర్ 15 నుండి 31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని ఆశలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న ఆశలకు కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండలం అధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత, ఎదుళ్ళ సున్నిత, కొరె లలిత, యాదమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

అమిత్‌షాను భర్తరఫ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



అంబేద్కర్ పైన పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసి నటువంటి స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ఇలా అనేక రకాలైన ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద,అంబేద్కర్ మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని విమర్శించారు. దీనిని ఉపసంహరించుకోకపోతే దేశ ప్రజల నిరసనలు బిజెపి నాయకులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.10 ఏండ్లుగా అంబేద్కర్ ప్రచురణాలను ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అంబేద్కర్ మీద వాళ్ళకున్న అక్కసుకి నిదర్శనమని అన్నారు.అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పార్లమెంటు సాక్షిగా ఉపసంహరించుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యండి వదూద్,పల్లా భిక్షం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ధీరావత్ వీరన్న, నుమాన్ నాయకులు నాగేశ్వర్‌రావు, తరుణ్, చారి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-చిట్యాల



తమ సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లే ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్రంగా ఖండించారు. చిట్యాలలో శుక్రవారం తెల్లవారు జామున నగేష్‌తో పాటు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ప్రభుత్వం, ఆటో వర్కర్సను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు కుక్కల ముత్యాలు, నాయకులు బరాల వెంకన్న, హరి, చేగూరి మహేష్, ఎల్లయ్య, జిట్ట మహేష్, ఐతరాజు భిక్షం, నర్సింహ, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-చింతపల్లి



డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడు ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను కుర్మేడ్ ప్రధానోపాధ్యాయులు కె.అనంతరెడ్డి మరియు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రధానవక్తలుగా ప్రొఫెసర్ నాగేశ్వరరావు, డాక్టర్ కే శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి ముసుకు ఆనంద్ బాబు, ఉపాధ్యక్షురాలు మెట్టు స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు వేణు, చంద్రయ్య, మంజుల, మంజుశ్రీ, పద్మ ఫర్హానా, శ్రీలత, సుజాత, జయలక్ష్మి సునీత, పాండు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో 35వ వార్డు గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీష్ గారి ఇల్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి దగ్ధం అయ్యింది. దీనిపై స్పందించిన కేవీపీఎస్ నాయకులు వారికి ఆర్థిక సాయం చేసి అలాగే దుప్పట్లు అందజేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య రూ.2వేలు ఆర్థిక సాయం చేయగా, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు దుప్పట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య తక్కెళ్ళపల్లి ఏసు బాబు, చిలుముల వెంకన్న పాల్గొన్నారు.

డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. గురువారం స్థానిక కేజీబీవీ మిర్యాలగూడ పాఠశాలను ఆకస్మికతంగా సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది ప్రభుత్వం సరఫరా చేసిన రగ్గులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్నందున జాగ్రత్తగా ఉండమని డిజిటల్ క్లాస్ ద్వారా పాటలు విని చదువుకోగలరని సూచించారు.

అంత్యక్రియలకు వచ్చి.. అనంత లోకాలకు..




- ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టి మహిళ మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

తమ్ముడి అంత్యక్రియలకు వచ్చి మహిళ అనంత లోకాలకు వెళ్లిన ఘటన మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం నర్సింపురం గ్రామానికి చెందిన కుడురి విజయలక్ష్మి(38) రమేష్ దంపతులు మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో విజయలక్ష్మి చిన్నమ్మ కొడుకు మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరై తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా.. వెనక నుండి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో విజయలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. రమేష్‌కి గాయాలు అయినాయి. రమేష్ ఆర్టీసీ డ్రైవర్గా యాదగిరిగుట్టలో విధులు నిర్వహిస్తున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రమేష్‌కి కాలికి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అందించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

కేటీఆర్ మీద కేసు.. కక్ష సాధింపు చర్యే

- మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్



నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ మీద కేసు నమోదు చేయడం ముమ్మాటికీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యేనని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలను, రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల భూదందాలను వెలికితీస్తున్నందుకే కక్షపూరితంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు. సాక్షాత్తు అసెంబ్లీలో కేటీఆర్ ఫార్ములా వన్‌పై చర్చకు సిద్ధమని చెప్పినా కూడా ప్రభుత్వం భయంతో పారిపోయిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చేష్టల వల్ల కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ 20 ఏళ్లు వెనక్కి పోయిందని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులకు స్టేషన్లు, జైలు, కొత్త కాదని తెలిపారు. త్వరలోనే తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.

సాగర్ ఆయకట్టులో కూలీల కొరత



- నాటు కూలీల కోసం రైతులకు తప్పని తిప్పలు
- డ్రమ్ సీడర్ వైపు రైతుల మొగ్గు

నవతెలంగాణ-మునగాల

నాగార్జునసాగర్ ఆయకట్టు కింద నాటు కూలీల కొరత రైతులను వేధిస్తోంది. ఈ ఏడు భారీ వర్షాలు కురవడంతో చెరువులు కుంటలు నిండాయి. భూగర్భ జలాలు పెరిగి బోర్లు బావుల్లోకి నీరు చేరింది. దీంతో యాసంగిలో అన్ని గ్రామాల్లో కూడా రైతులు వరి సాగు చేపట్టారు. ఆయా గ్రామాల్లోనే వ్యవసాయ పనులు లభించటంతో ఆయకట్టు ప్రాంతంలో కూలీల కొరత అధికమైంది. ఫలితంగా వరినాట్లు వెనకబడి పోతున్నాయని రైతులు పెర్కొంటున్నారు. నారుమళ్ళు ముదిరిపోతున్నా కూలీలు దొరకటం లేదని తెలుపుతున్నారు. ఈ యాసంగిలో అత్యధికంగా సన్నరకాల వరి వంగడాలనే సాగు చేస్తున్నారు. ఈ ధాన్యానికి కల్లాల్లోనే రైతుకు మంచి ధరలు అందుతున్నాయి. దీంతో 120 రోజులకు చేతికొచ్చే హెచ్‌ఎంటి, 130 రోజులకు కోతకు వచ్చే చింట్లు,140 రోజులలో పద్మరకం కోయవచ్చు, ఈ రకాలు నారు పోసిన 25రోజుల నుంచి 30 వరకు వరినాట్లు వేస్తే మంచి దిగుబడు లు వచ్చే అవకాశం వుంది.ఆల స్యం అయితే అన్ని పెట్టుబడులు పెట్టి నష్టపోతామని రైతులు తెలి పారు.వానాకాలం నూర్పిడి పూర్తి కాగానే పది రోజులు అటు ఇటుగా రైతాంగం మొత్తం ఒకేసారి వరి నారు మళ్ళు చల్లు కున్నారు.అం దరు రైతులు కూడా ఒకేసారి వరి నాట్లు వేయటం మొదలు పెట్టా రు. గ్రామాల్లో సాగుకు సరిపడా కూలీలు కరువై య్యారు. అరకొరగా వున్న కూలీల తో రైతుల అవ సరాలు తీరని పరిస్థితి దాపురిం చింది.రోజుల తరబడి కూలీల కోసం రైతులు పడిగాపులు కాస్తు న్నారు.ఇల్లిల్లు తిరిగి కూలీలను బతిమిలాడుతున్నారు. గతంలో ఎకరం పొలం నాటు వేస్తే 3వేల నుండి 3500 వరకు ఇచ్చే వారు. ప్రస్తుతం 4వేల వర కు రైతులు నాటు కూలీ చెల్లిస్తున్నారు.అంతే కాదు ఇంటి దగ్గర నుంచి పొలం వరకు ఆటొలో తీసుకు పోతామ ని వేడుకుంటున్నారు.సాయంత్రం పూట స్నాక్స్ గా కార,బజ్జీల వం టివి,కూల్ డ్రింక్స్ కూడా ఇస్తామం టున్నారు. అతి కష్టం మీద కూలీ లు వచ్చినా ఒక్క రోజు కావల్సిన నాటు నాలుగు రోజులు పడుతుం దని రైతులు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు.కూలీలు సరిగా లేక పో వటంతో రైతులు దిగులు చెందు తున్నారు. కూలీల ఇబ్బందులను అధిక మిం చేందుకు రైతులు డ్రమ్ సీడర్ లే క ఎదజల్లే పద్దతిని ఎంచుకుంటు న్నారు.ఈ పద్దతి రైతుకు మరింత సులువుగా వుంటుంది. పెట్టుబడు లు తగ్గి దిగుబడులు పెరిగే అవ కాశం వుండటం తో క్రమేణా రైతు లు డ్రమ్ సీడర్ వైపు మొగ్గు చూ పుతున్నారు.పంట కూడా వారం రోజులు ముందుగా చేతి కందు తుందని రైతులు పెర్కొంటున్నారు. కూలీల ఇక్కట్లను తట్టుకోలేక రైతాంగం వెదజల్లే పద్దతికి ఆకర్షి లౌతున్నారు.



సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

హుజూర్ నగర్‌లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని అడ్డరోడ్‌లో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ చరమందరాజుకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నుండి జడ్చర్ల వెళ్లే జాతీయ రహదారి పూర్తి అయినందున వాహనాల సంఖ్య మరింతగా పెరిగి విపరీతమైన వాహనాల రద్దీ ఏర్పడిందన్నారు. దీంతో పట్టణంలోని అడ్డ రోడ్ సెంటర్ కూడలిగా ఉన్నందున పెరిగిన ట్రాఫిక్‌తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పట్టణం ప్రధాన రహదారులపై నిలిపేవాహనాల క్రమబద్ధీకరణ చేపట్టాలని కోరారు. స్పందించిన సీఐ సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, రూరల్ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మ కొమ్మయోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, పాశం వెంకట నారాయణ, జక్కుల వెంకటేశ్వర్లు, శీలం వెంకన్న, కిషోర్ కుమార్, దుగ్గి వేణు తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా.. ఇద్దరికీ తీవ్ర గాయాలు




నవతెలంగాణ-కోదాడరూరల్

కారు బోల్తాపడి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో జాతీయ రహదారిపై న్యూ విజన్ స్కూల్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్ వీరేష్, ఎన్ రాజేశ్వరి, ఎస్ మురళీకృష్ణ, ఎస్ పద్మావతి లు కారులో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో మండల పరిధిలోని కొమరగొండ గ్రామ శివారులోకి న్యూ విజన్ స్కూల్ దగ్గరకి రాగానే కారు అదుపుతప్పి పల్టీ కొట్టి పొలాల్లోకి దూసుకువెళ్ళింది. ఈ ప్రమాదంలో పద్మావతి, రాజేశ్వరికి తీవ్రగాయాలు కావడంతో విజయవాడలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. వీరేష్ డిప్యూటీ ఎమ్మార్వోగా ఆంధ్రాలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై పోలీసులు వివరణ అడగా ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

నాణ్యమైన సేవలు అందించాలి

- పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్



నవతెలంగాణ-సూర్యాపేట

అందమైన ఆతిథ్యంతో పాటు పసందైన వంటకంతో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలు పొందాలని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక విద్యానగర్‌లో జాజు రెస్టారెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. వ్యాపార సంస్థలు నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని కోరారు. రాష్ట్రంలోనే అందమైన పట్టణం సూర్యాపేట అని పేర్కొన్నారు.పట్టణంలో భోజనప్రియులను ఆకట్టుకునేలా కొత్తగా హొటళ్లు వెలుస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సిటీని పోలిన విధంగా నయా ఫుడ్‌కల్చర్ మొదలైందన్నారు. బ్రాండెడ్ దుస్తుల షాపింగ్ మాల్స్, బిర్యానీ సెంటర్లు క్యూ కడుతున్నాయని పేర్కొన్నారు. సకల హంగులతో హొటల్స్ ప్రారంభ మవుతున్నాయని తెలిపారు.అభివృద్ధి కి హొటళ్లలో అందించే ఆతిథ్యం సరికొత్త పుంతలు తొక్కుతున్నదని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ కొత్తదనం కోరుకునే వినియోగదారులను వినూత్న థీమ్‌లతో ఆకట్టుకుంటున్నదన్నారు. కస్టమర్లను ఆకర్షించడమే లక్ష్యంగా హొటళ్లు, రెస్టారెంట్లు పసందైన విందుతోపాటు వినోదాన్ని అందించేందుకు పెద్దపీట వేస్తున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో వైభవంగా శాస్త్రోక్తంగా ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయ మూలమూర్తులు శ్రీకృష్ణ గోదావరి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం చేశారు టిటిడి హల్వార్ దివ్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనాలు వీరుల విందుగా చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పురుషోత్తమ శర్మ ముడుంబ దామోదరాచార్యులు ఆలయ చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి అండాలు పద్మ సుకన్య చంద్రకళ శైలజ సుగుణ జ్యోతి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-కోదాడ టౌన్


కోదాడ పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని బాలురు ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ హాజరై మాట్లాడారు. అన్ని మతాల సారం ఒకటేనని మత విద్వేషాలు విడనాడి తోటి వారితో సోదర భావంతో మెలగాలన్నారు. తోటి వారికి తోడ్పాటు అందించడమే క్రీస్తు బోధనల సారాంశం అన్నారు. క్రైస్తవం అనేది ఒక మతం కాదు.. అదొక జీవన విధానమన్నారు. నిరుపేదలకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తామన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ పాస్టర్ రేవా యన్.పాల్, ముస్లిం మతపెద్ద హమీద్ మౌలానా, జర్నలిస్టులు గాంధీ, పూర్ణ, వెంకటనారాయణ, లక్ష్మణ్, నాగరాజు, మైమూద్, నజీర్,నరేష్, వీరబాబు, రామకృష్ణ, రహీం, శ్రీహరి, పవన్, భాస్కర్, సైదులు, నాగేంద్రబాబు రామకృష్ణ నాయకులు పందితిరపయ్య శ్రీకాంత్, రహీం, నజీర్ పాల్గొన్నారు.

బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పదకొండు రోజులుగా ఎంఈఓ, డీఈవో కార్యాలయం మూతపడ్డా, విద్యాశాఖ అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్తంభించినా గానీ రాష్ట్ర ప్రభుత్వం మాపై కనికరం చూపించడం లేదని టీఎస్ఎస్‌యుఈఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బోనాలు ఎత్తుకొని నిరసన తెలిపి మాట్లాడారు. కేజీబీవీ, యుఆర్ఎస్, భవిత పాఠశాలలో బోధన బంద్ అయినది అన్నారు. విద్యావ్యవస్థల అడ్మినిస్ట్రేషన్ ఆన్లైన్ పనులు కుంటుపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించాలన్నారు. అనంతరం ఐఈఆర్‌పి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాంబశివరావు, పిటిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె. సైదులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి, వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్, లక్ష్మి నారాయణ, రాంబాబు, పెండెం శ్రీనివాస్, శ్రీధర్,తేజశ్రీ, కాంపాటి శ్రీనివాస్ హారిత తదితరులు పాల్గొన్నారు.

సూపర్వైజర్ తమకొద్దని సీడీపీఓకు వినతి



నవతెలంగాణ-తుంగతుర్తి

తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సూపర్వైజర్ తమకు వద్దంటూ అంగన్వాడీ టీచర్లు శుక్రవారం సీడీపీఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత కొద్ది సంవత్సరాలుగా అంగన్వాడీ లో పని చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత సూపర్వైజర్ తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ ఉందని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లకు జీతాల్లో కోతలు విధించడం చాలా బాధాకరమన్నారు. సూపర్వైజర్ ను ఈ మండలం నుంచి తొలగించి వేరే మండలంలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వరూప, మంగమ్మ, మాధవి, వాణి, పూలమ్మ, ఉమా, సరిత, చంద్రకళ, భారతి, కాంతమ్మ పాల్గొన్నారు.

అభిమానిని కలిసిన బిగ్‌బాస్ ఫేం గౌతమ్ క్రిష్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల బిగ్‌బాస్ కార్యక్రమంలో తనదైన ప్రతిభ కొనసాగించి ఎంతోమంది అభిమానన్ని సంపాదించుకున్న సూర్యాపేటకు చెందిన గౌతం కృష్ణ తన వీరాభిమానిని కలిసి ఆనందపరిచారు. శుక్రవారం స్థానిక కుడ కుడకు చెందిన నర్రా అశోక్ కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి ఆయన కలిశారు. తన అభిమాన హీరో ఇంటికి రావడంతో ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే తన అభిమాన హీరోని శాలువతో సత్కరించి మొక్కను అందజేసి సెల్ఫీలు దిగి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ జన్మదినోత్సవం సంధర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం స్థానిక 9వ వార్డులోని చైర్ పర్సన్ నివాసంలో ఆమెని కలిసి పుష్పగుచ్చాలు,బొకేలు,పూల మొక్క లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, ఇఇ యమ్. కిరణ్,డి.ఇ బి. వి.సత్యారావు, ఆర్వో కళ్యాణి,టిపిఎస్ శశికుమార్, జూనియర్ అసిస్టెంట్ లు యమ్. డీ. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ , మధు,హరీష్ లు వున్నారు.

కేటీఆర్‌పై కేసు హేయమైన చర్య

నవతెలంగాణ-అర్వపల్లి

ఫార్ములా-ఈ కేసులో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ సిబిఐ కేసు నమోదు చేయడం హేయమైన చర్య అని, కేసు నమోదు చేయడాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పీటీసి దావుల వీరప్రసాద్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం లోపాలను ఎప్పటికప్పుడు ఎండగట్టి ప్రజల్లోకి తీసుకుపోతునందుకే కేటీర్ పై కక్ష సాధింపు చర్యలో భాగంగానే రేవంత్ ప్రభుత్వం తప్పుడు కేసు నమోదు చేసింది అని అన్నారు. నిజంగా తప్పు చేసి వుంటే అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు డిమాండ్ చేస్తే, ఎందుకు రేవంత్ ప్రభుత్వం చర్చించడం లేదు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మార్పు మార్పు అని అధికారంలోకి వచ్చి పథకాల పేర్లు మార్పు,చిహ్నాల మార్పులు చేస్తున్నారు తప్ప ప్రజల జీవితాల్లో ఏటువంటి మార్పు చెయ్యడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అని అన్నారు. కేటీఆర్‌పై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేష్, నాయకులు బైరబోయిన పెద్దయ్య, మామిడాల రాజలింగం, బైరబోయిన వెంకన్న, పులిచర్ల ప్రభు, కట్టెల మల్లేష్, తూటిపెల్లి మల్లేష్, మామిడి సైదులు,కొమరి నాగరాజు, కనుక నాగరాజు, వట్టే వెంకన్న, జోర్క చంద్రయ్య, మాగి పరమేష్ యల్లెంల శ్రీకాంత్, సాయిన్ లక్ష్మణ్ ,బింగి సాయి తదితరులు పాల్గొన్నారు.

'మలిదశ ఉద్యమంలో రామకృష్ణ పాత్ర మరువలేనిది'



నవతెలంగాణ-గరిడేపల్లి

మలిదశ తెలంగాణ ఉద్యమంలో లింగబోయిన రామకృష్ణ చురుకైన పాత్ర పోషించారని ఉద్యమంలో ఆయన సేవలను తెలంగాణ చరిత్ర మరిచిపోదని మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు స్వర్గీయ లింగబోయిన రామకృష్ణ కుటుంబాన్ని ఆయన శుక్రవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం ఊపెత్తిన ఎగిసిన సమయంలో ఈ ప్రాంతంలో రామకృష్ణ తనదైన శైలిలో పాత్ర పోషించి ఉద్యమ స్ఫూర్తిని యువతలో నింపారని తెలిపారు. రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం ఈ ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి సుబ్బిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పెండెం వీరయ్యగౌడ్, హేమ్లా నాయక్ మాజీ ఎంపిటిసి కడప ఇసాక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎడవెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహనుండాలి



- జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కలిగించడం వల్ల మాదకద్రవ్యాల నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహరావు అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని టేకుమాట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జరిగిన నషాముక్త భారత్ అభియాయన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, నిర్మూలనపై వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుబ్బలక్ష్మి, సెక్టార్ సూపర్వైజర్ ఆర్ జ్యోతి, మండల సూపర్వైజర్లు వీరమ్మ, నకితా, విజయ, చంద్రిక, అంగన్వాడీ టీచర్స్ లలిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను కించపరిచేలా అమిత్‌షా వ్యాఖ్యలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన చర్చలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కించపరిచేలా, దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసిన కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి మాట్లాడారు. మనువాద దృక్పథాన్ని అమిత్ షా బయట పెట్టారని హెూం మంత్రిగా కొనసాగే హక్కు లేదని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్షా కేంద్ర హెూం మంత్రి అయ్యారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్,మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ,గడ్డం ఎల్లయ్య,దేవరాజ్,బోనాల వెంకన్న,ముత్తయ్య, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

సూర్యాపేట: అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా పార్లమెంటులో మాట్లాడిన కేంద్రం హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపిలు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాజ్యాంగం మీద బీజేపీకి గౌరవం లేదనేది అమిత్ షా వ్యాఖ్యలతో నిరూపితం అయ్యిందన్నారు. అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు ఏకలక్ష్మి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమళ్ళ హుస్సేన్, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, టి పి టి ఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ఐద్వా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి ,కెవిపిఎస్ నాయకులు సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో..

మఠంపల్లి: అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలూనాయక్‌లు అన్నారు. ఈ విషయమై శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భగా వారు మట్లాడుతూ అమిత్ షాను మంత్రి పదవి నుండి తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం రైతు సంఘం సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఘంరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, పొడిశెట్టి రాము, రాజు పాల్గొన్నారు.

నూతనకల్: అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యానాలను ఖండించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తూ అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని కించపరిచి మనువాద దృక్పథాన్ని బలోపేతం చేయాలని ఆలోచిస్తుందని విమర్శించారు. వెంటనే భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీను, పోలేపాక శ్రీను, బత్తుల తిరుమలేష్, బాణాల విజయ్ రెడ్డి, దాసరి లింగయ్య, యల్లావుల లింగయ్య, మహేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ఖండించారు. మండల పరిధిలోని అమరవరం గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన అనంతరం హుస్సేన్ మాట్లాడారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవంపై రాజ్య సభలో జరిగిన చర్చలో అమిత్‌షా అంబేద్కర్‌ను కించపర్చేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఖాసీం, రైతు సంఘం నాయకులు షేక్ సైదా, సీఐటీయూ నాయకులు కందుల వీరస్వామి, యాసారపు చిన్న వెంకయ్య సైదులు, నాగేంద్రబాబు, యేసు, గోపి, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తిరుమలగిరి: అంబేద్కర్‌పై అమిత్ షా వివాదాస్పద వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబ్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి ఎక్స్ రోడ్ లోని అంబేద్కర్ పూలే చౌరస్తాలో అమిత్ షాకు నిరసన వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ మాట్లాడుతూ పార్లమెంటులో అమిత్ షా చేసిన వాక్యాలు మనువాద అహంకారానికి నిదర్శనం అన్నారు ఈ దేశంలో నిజమైన అంబేద్కర్ వాదులు, రాజ్యాంగ వాదులు, ప్రజాస్వామ్యవాదులు, ఆలోచించాల్సిన సందర్భం బిజెపి నిజస్వరూపం అమిత్ షా నోట్లో నుండి బయటికి వచ్చాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెరుమండ్ల జానీ, తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, బందెల రవి,మల్లేష్ ,గడ్డి దిలీప్, భాస్కర్,యాకూబ్, రమేష్,వేల్పుల వెంకన్న,శేఖర్, చింటూ,ప్రకాష్,రంజిత్, జాన్ నరసయ్య, దీపు,ప్రశాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కుంకుడు పాల రవి,వీర పాపయ్య, దాసరి బిక్షం,పగిడిమర్రి రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఎర్ర నర్సయ్య, సిపిఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, దడిపల్లి వెంకట్, కరుణ కుమార్, ముత్తయ్య అర్జున్, శిగ వెంకన్న శ్రీను, రమేష్ సైదయ్య సంపత్ సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్: అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలియజేసి మాట్లాడారు. కేంద్ర మంత్రులు మొత్తం హిందూ మతాన్ని రెచ్చగొడుతూ దేశాన్ని లౌకిక రాజ్యాంగం నుండి హిందూ రాజ్యాంగంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అమిత్ షా పై దేశద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య,పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే సయ్యద్, చిత్తలూరి లింగయ్య, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి మోటకట్ల జయమ్మ,ఐతరాజు పద్మశంకర్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | డిసెంబర్ 21, 2024 | www.navatelangana.com

ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మాణపనులను ఆపాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో ఇండ్ల మధ్యలోనే ఎయిర్టెల్ టవర్‌ను నిర్మాణ పనులను ఆపాలని కోరుతూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతికి గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానంతో తీర్మాన వినతిపత్రం అందజేశారు.టవర్ ఏర్పాటు చేయడం వలన గ్రామ ప్రజలు అనారోగ్యాలకు రేడియేషన్ ప్రభావం వలన ఇబ్బంది జరుగుతుందన్నారు.ఈ టవర్‌ను వెంటనే విరమించుకోవాలని కోరారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలకేంద్రంలోని ఆషిర్ చిన్నపిల్లల అనాథా శ్రమంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను ఆనందోత్స వాలతో భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు.పాస్టర్ ఆశీర్వాద్ మాట్లాడుతూ ప్రేమ, శాంతి, కరుణ, సహనం విలువలను ప్రపంచానికి చాటిన యేసుక్రీస్తు బోధనలు అందరూ పాటించాలని తెలిపారు.చిన్నారులు వేషధారణలో ఆకట్టుకున్నారు.చిన్నారి బాలయేసు దీవెనలతో ప్రతి కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రీస్తు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఫాదర్స్,భక్తులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలో పల్లివాడ గ్రామానికి చెందిన రామన్నపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు దండిగ నరసింహ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.74,500 ఆర్థికసాయాన్ని మృతుని భార్య దండిగా శంకరమ్మకు శుక్రవారం అంద జేశారు.ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ అధ్యక్షులు ఆగు ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి ఒకరికొకరు సహకరించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి పబ్బు కాటమయ్య, సభ్యులు తిరుపాల ఐలయ్య, తిరుపాల భిక్షపతి, ఆకిటి శ్రీనివాస్, బెల్లి అంజయ్య, రేపాక రమేష్, రేముడాల భాస్కర్, వల్లపు నర్సింహ,పోషగోని లింగస్వామి, గోంద్ర శ్రీశైలం, బుర్ర శ్రీశైలం, రెమడాల సతీష్, గురజాల మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.



ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంక్ (అలేరుబ్రాంచ్)లో రూ.436 ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్న, ఇక్కుర్తికి చెందిన ఖాతాదారుడు, ఒర్సు మల్లేశం ఇటీవల మృతి చెందగా నామిని అయిన మల్లేశం భార్య అంజమ్మకు రూ.2,00,000ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును అలేర్ శాఖ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలేర్ శాఖ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతిఒక్కరూ ఇన్సురెన్స్ చేసు కున్నట్లయితే, ఖాతాదారుడికి ఏమైనా వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర అకవరం విజయలక్ష్మి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రజలకు అందిస్తాన్న ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా కూడా ఆర్భాటాలు తప్ప ఆరుగ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గణితాన్ని ఇష్టమైన సబ్జెక్టుగా ఎంచుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

గణితం జీవితంలో భాగమని లెక్కలు లేకుండా ఏమి చేయలేమని, అన్ని సబ్జెక్టులకు ఆధారం గణితం అని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు అన్నారు.సుప్రసిద్ధ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ధర్మారపు వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, ప్రవీణ్,రవికుమార్,స్వప్న, అంజయ్య, సుధీర్‌కుమార్, ఆర్.వెంకటాచారి, అశోక్,లలితకుమారి, జయశ్రీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై అసత్య ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పుల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబాండాలు వేస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆలేరు మాజీ శాసనసభ్యులు, బూడిదభిక్షమయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా చేసిన అప్పులు కేవలం రూ.3 లక్షల కోట్లేనని, ఆర్బీఐ నివేదికతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.7 లక్షల కోట్లంటూ చేసిన వ్యాఖ్యలు నీరుగారాయన్నారు. రూ. 3లక్షల కోట్లు అప్పు చేయగా, రూ.30 లక్షల కోట్ల ఆస్తులు తీర్చిదిద్దబడ్డాయన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక, పరిపాలన చేతకాక, రాక్షస పాలన చేస్తూ, రాక్షస ఆనందం పొందుతున్నాడని వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.87 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని, మొత్తం రూ. మూడు లక్షలా 87 వేల కోట్లేనని చెప్పారు అబద్దాల ప్రచారంతో చిలువలను పలువలు చేసిన రేవంత్‌రెడ్డి ఆర్బీఐకి, ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డికాల్వలకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలుపుతూ ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మెన్ అవేస్ చిస్తీ, కాంగ్రెస్ నాయకులు తాడూరు నర్సింహ, కూర వెంకటేష్ పడిగెల ప్రదీప్, అబేద్ అలీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రానికి చెందిన గొలుసుల కొమురయ్య ఇటీవల మృతి చెందారు.ఆయన కుటుంబానికి రూ.5000, మల్లెపెల్లి గ్రామంలో మృతి చెందిన గోల నరసయ్య కుటుంబానికి రూ.5000 కాంగ్రెస్ నాయకులు భాస్కర్, మెడికల్ షాప్ యజమాని కొండూరు భాస్కర్‌గౌడ్ పరామర్శించడంతో పాటు వారికి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్ బండి నరసింహ గొలుసుల నర్సింహ,గొలుసుల దుర్గా, సుధాకర్, నాగరాజు, పెంటయ్య పాల్గొన్నారు.



రైతు రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని చెప్పి కొద్ది మందికి మాఫీ చేశారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలను ప్రజలకిచ్చి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను మరిచిందన్నారు. వాగ్దానాలన్నింటిని గాలికి వదిలేసిందన్నారు.రైతు రుణమాఫీని అందరికీ చేస్తామని కొందరికే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెబుతూ రుణమాఫీకి బడ్జెట్ విడుదల చేస్తామని చెప్పారు. విడుదల చేసిన బడ్జెట్ ఎటు పోయిందన్నారు. మాటలు వరకే పరిమితం అయ్యిందని, నేటికీ రుణమాఫీ జరగలేదన్నారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసనలు

నవతెలంగాణ-భువనగిరి

పార్లమెంట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా వైఖరికి నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలతో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత, గిరిజన, అణగారిన వర్గాలు, వివక్షకు గురౌతున్న ప్రజలందరికీ న్యాయం జరగాలని, సామాజిక రాజకీయ ఆర్థిక సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల వ్యంగ్యంగ కేంద్రమంత్రి అమిత్‌షా మాట్లాడడం మంచిది కాదన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెంటనే స్పందించి కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్‌షాను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు.రాజ్యాంగం ద్వారా సర్వహక్కులు కల్పించి సమానత్వం కోసం కృషి చేసిన అంబేద్కర్‌ను దైవంగా భావిస్తారన్నారు.అలాంటి మహనీయుని పట్ల అమిత్‌షా చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయన్నారు.. ఈకార్యక్రమంలో దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు, బట్టు రామచంద్రయ్య, సురుపంగ శివలింగం, కుతాడి సురేష్,నాగరం శంకర్, బానోతు భాస్కర్ నాయక్, పడిగెల ప్రదీప్, ఇటుకల దేవేందర్, గ్యాస్ చిన్న,బర్రె సుదర్శన్, కొండమడుగు నర్సింహ, అన్నంపట్ల కృష్ణ, బాసాని మహేందర్, అత్తహర్, కొడారి వెంకటేష్,బొట్ల రమేష్, సిలివేరు మహేందర్,గోపి క్రాంతి పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమాన పరిచే అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఆద్యక్షులు దాసరి పాండు అన్నారు.సీఐటీయూ ఆధ్వర్యంలో లో భువనగిరి పట్టణం లోని రైతు బజార్ వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని కులాల అన్ని వర్గాల అభివృద్ధి కోసం,దేశ ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో శ్రమించి భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అంబేద్కర్ అంబేద్కర్ అంటే ఏమి వస్తదంటూ అవమానపరిచాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ, నాయకులు అరుణ్, రవి, నరేందర్, ఎల్లాష్, ఫయిామ్, బాలమణి, లక్ష్మి పాల్గొన్నారు.



భువనగిరిలో..

అదేవిధంగా పార్లమెంట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా వైఖరికి నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు మాట్లాడుతూ దళిత, గిరిజన, అణగారిన వర్గాలు, వివక్షకు గురౌతున్న ప్రజలందరికీ న్యాయం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, పట్టణ నాయకులు సుశాంత్, ప్రశాంత్, భూషణ్, సాయి భవాని శంకర్ పాల్గొన్నారు.

మోత్కూర్: దళితుల వెనుకబాటు, అంటరాని తనాన్ని తీవ్రంగా ప్రశ్నించి, తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, అతనిని అవమానించే విధంగా అనుచిత వాఖ్యలు చేయడం, వాటిని ప్రధాన మంత్రి సమర్థించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. అంబేద్కర్ ను అనుచిత వాఖ్యలతో అవమానించిన, కేంద్ర మంత్రి అమిత్ షా, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఆర్థిక అసమానతలు రూపుమాపాలని, లౌకికతత్వం పాటించాలని, ప్రజాస్వామ్యం కాపాడాలని, రాజ్యాంగ సంస్థలను స్వాతంత్ర ప్రతిపత్తితో నడపాలనే ప్రతిపాదనలు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులను కల్పించిన చరిత్ర అంబేద్కర్ దని పేర్కొన్నారు. అటువంటి మహనీయుని అనుచిత వాఖ్యాలతో అవమానించడం అమిత్ షా దురహంకారానికి నిదర్శనం అని, అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వాఖ్యాలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.



భువనగిరిలో..

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బీబీనగర్



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం బీబీనగర్ మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు పొట్ల్లోళ్ల శ్యామ్‌గౌడ్ మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. సాగునీటి కోసం బునాదిగాని కాల్వకు రూ.266.65 కోట్లు, అలాగే పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల అభివృద్ధి కొరకు రూ.210 కోట్లు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కిందన్నారు. నిధులు మంజూరుకు సహకరించిన జిల్లా మంత్రులు ఉత్తం కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ గడ్డంబాలకృష్ణగౌడ్, గడ్డం బాల్‌రెడ్డి,సోమగోపాల్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ శివకుమార్, నాయకులు కాసుల వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన సమ్మె

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. సమ్మెకు రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి' జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి,విశ్రాంత ఎంఈఓ లక్ష్మీనారాయణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ 11 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వ వ్యవస్థలో ఒప్పందఉద్యోగులుగా రిక్రూట్ చేసి అనంతరం కొంత కాలపరిమితి తర్వాత క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. మీ పోరాటానికి రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. వీలైనంత తొందరలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఆదుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ పాండరి, తిరుపతి, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, కృష్ణ, సంజీవ పాల్గొన్నారు.

కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నాడని మాజీ ప్రభుత్వ విప్ గొంగడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టిందని ఆరోపించారు . ఏదో కేసులో ఇరికించి జైలులో పెట్టాలని, గతేడాది కాలంగా మూర్ఖంగా కుట్రలు చేస్తున్నారన్నారు.చివరికి లగచర్ల కేసులో ఇరికించాలని చూశారని, ఏమీ చేయలేక ఇప్పుడు ఈ ఫార్ములా రేస్ కేసు అంటున్నారని తెలిపారు.ఫ్యాక్షనిస్టు మనస్తత్వాన్ని నిలువునా నింపుకున్న సర్కారు కేసుల కుట్రకు తెరలేపిందన్నారు.తానే రద్దు చేసిన ఈ ఫార్ములా రేస్ మీద తిరిగి కేసు నమోదు చేసిందని, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిందని, పరిపాలన చేతగాక అరెస్టులు, కేసులతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ఎంతోకాలం స్పష్టం చేశారు ఈ సమావేశంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్,ఆత్మ చైర్మెన్ జెల్లి నర్సింహులు, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, కర్రే అశోక్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి అక్రమ అరెస్టులు

- నల్ల నరేందర్ ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే ఆమరణ దీక్షను భగ్నం చేయడం అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడానికి ఖండిస్తూ శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అర్ధరాత్రి సుమారు 1 గంటల ప్రాంతంలో ఆమరణ నిరాహార దీక్షలో ఉన్న నల్ల నరేందర్ అక్రమ అరెస్టు చేసి వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధర్మ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నల్ల నరేందర్ మహారాజ్ నిర్వహిస్తున్న ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేసి దీక్ష భగ్నం చేసిన పోలీసుల వైఖర్ని నిరసిస్తూ ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఆమరణ నిరాహార దీక్ష భగ్నం చేసినా ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు సాధనకు ప్రభుత్వాన్ని నిరంతరం ప్రశ్నిస్తునే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త బట్టు రాంచంద్రయ్య, బర్రె సుదర్శన్, బీసీ సంఘం నాయకులు సాయిని నర్సింహ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లింగస్వామి మహారాజ్, శాంతికుమార్, శివ, శ్రీకాంత్, మహేష్, కిరణ్, సాయి, గోవర్ధన్, నవీన్, సాయికిరణ్, వరుణ్ పాల్గొన్నారు.



ఏపీజీబీ బ్యాంకు నుండి, ఇకపై తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పేరు మార్పు

నవతెలంగాణ-మోత్కూర్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు జనవరి 1 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలందించనుందని ఆ బ్యాంకు మేనేజర్ సీహెచ్.గీత శుక్రవారం తెలిపారు.బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.వివిధ దేశంలో రాష్ట్రాలలో, ఒకే,పేరుతో సేవలు అందించాలనికేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు, తెలంగాణలో ఇప్పటివరకు సేవలందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు, ఇకపైతెలంగాణ గ్రామీణ బ్యాంకు గాసేవలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కారణంగా డిసెంబర్ 28, 29, 30, 31 తేదీల వరకు, ఖాతాదారులకు అన్ని రకాలైన బ్యాంకు, ఆన్లైన్ సేవలు నిలిపివేయడం జరుగుతుందని,ఈ విలీన, ప్రక్రియ ద్వారా కలిగే అసౌకర్యాన్ని బ్యాంకు ఖాతాదారులు పెద్ద మనస్సుతో అర్థం చేసుకోవాలని కోరారు.సరికొత్తమార్పులతో తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అందించే సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని గతంలో మాదిరిగా బ్యాంకును ఆదరించాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల జంగాల కాలనీకి చెందిన వాన రాసి రత్నమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం లయన్ డాక్టర్ చింతకింది మురహరి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ మృదురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

హరిజనవాడ పాఠశాల బదిలీ టీచర్లకు ఘన సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినిలు కరుణ , మంగ లకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ , గౌరవ అతిథిగా రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, తాజా మాజీ మండల్ నోడల్ అధికారి బూరుగు మహేందర్‌రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాధికారి బల్ల దామోదర్, రిటైర్డ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు రామలింగాచారి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రానికి చెందిన బిర్రు పెద్దశ్రీను తల్లి బిర్రులలిత ఇటీవల మరణించగా జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షులు దాచేపల్లిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్‌గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, జన్నె సిద్ధులు, శంకర్, బీరప్ప, ఎక్కల దేవి శ్రీహరి, కుమ్మరి లక్ష్మణ్, కోయ మధు, మార్క శివకుమార్, చింతల కృష్ణ తదితరులున్నారు.

కేటీఆర్ పై అక్రమ కేసులు అప్రజాస్వామ్యం

- సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట



కేటీఆర్‌పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిన కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం బనాయించడం తీవ్ర ఖండిస్తున్నా మని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ అభివృద్ధికి హైదరాబాద్ క్రీడల అభివృద్ధికి ప్రపంచఖ్యాతిని తెచ్చిన కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం హేయమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, జనార్దన్‌రెడ్డి, జిల్లా మాజీ ప్రజా నిధుల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ వాసి వంగపల్లి ఆంజయ్య స్వామి సేవలు అభినంద నీయమని, సిద్దిపేట జిల్లా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్, బుద్ధ సత్యపాల్ అన్నారు. శుక్రవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ధార్మిక పరిషత్ రాష్ట్ర అద్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో సముద్రాల హరినాథ్‌కు శాలువాతో సత్కరించి ,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, పెద్దఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి దీప

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ప్రభుత్వ సహాయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పి.దీప ప్రారంభించారు.చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామ పంచాయతీలో గతంలో ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించారు. అరకొరపనులతో అంగన్వాడీ భవనం మధ్యలో ఆగిపోయింది. అక్కడి పాలకవర్గం దివిస్ యాజమాన్యాన్ని సంప్రదించడంతో మిగిలిపోయిన పనుల్ని చేయించి ప్రారంభిస్తామని చెప్పి రూ.9 లక్షలను దివిస్ సీఎస్ఆర్ నిధులతో ప్రహరీ నిర్మించి పునరుద్ధరించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్క స్వప్న మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్,గ్రామపంచాయతీ కార్యదర్శి టి.సురేష్,నాయకులు తీగుళ్ల పెంటయ్య,నర్సింహారెడ్డి, అంగన్వాడీ టీచర్లు కె.మాధవి,సిహెచ్. మంజుల ,కారోబార్ శంకర్,దివిస్ ప్రతినిధులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ అన్నారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు తరలి వెళ్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో ఊట్కూరి భగవంత, ఊట్కూరి కృష్ణ, రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య ఉన్నారు.

గుంటకండ్ల సునీత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట



మాజీమంత్రి, శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంతకండ్ల సునీత జన్మదిన వేడుకలను సూర్యాపేట మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం మాట్లాడుతూ ఎస్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ సునీత జగదీష్‌రెడ్డి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. కలిసిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రమణ రెడ్డి, యాదగిరి, వెంకట్ రెడ్డి, అశోక్, శంకర్ నాయక్, వాసుదేవ రెడ్డి, సుదర్శన్, ఈదుల యాదగిరి, మహేష్, చందు పాల్గొన్నారు.

అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-వేములపల్లి



అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. దేశ ప్రజలు జీవించడానికి కావలసిన స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచనలు అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావాజాలాన్ని పదేపదే పార్లమెంటులో ప్రస్తావించడం అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, మండల నాయకులు వడ్డగాని సైదులు, రెమడాల భిక్షం మరియు నాయకులు మురళి, సోమేష్, రాజు పాల్గొన్నారు.

ఏడాదిలో నియోజకవర్గ చిన్ననీటి వనరుల ఆధునీకరణకు పెద్దపీట

- బునాది 'గాని' కాలువకు రూ.266 కోట్ల నిధుల మంజూరు
- రైతు బిడ్డడు కనుకే జలకళ కోసం ఆరాటం
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించడం కోసం బునాది గాని కాలు ఆధునీకరణకు పట్టుబట్టి మరి 266.65 కోట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సాధించారు. భువనగిరి నియోజకవర్గ పరిధిలో రైతాంగానికి నీరందాలంటే ఒకప్పుడు జీవ నదీ (ఇప్పటి మూసీ) ద్వారా మాత్రమే అందేదని, అనంతగిరి కొండల్లో పుట్టి వాడపల్లి కృష్ణ లో కలిసే మూసీకి దాదాపు భువనగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగు నీరందించే శక్తి ఉంది.కానీ ఆ నీరు రైతాంగానికి అందాలంటే చిన్న నీటి వనరులు అయిన



బునాదిగాని, బొల్లెపల్లి, పిల్లాయిపల్లి కాలువలు కీలకం వీటిని అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్‌లో ఎలాంటి కరువు రైతుల దరి చేరదని నిధుల మంజూరుకు ఎంతో కృషి చేశారు. గత పాలక వ్యవస్థలో 40 ఏండ్లు కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గం లో అధికారం లో లేక పోవడం పాలించిన నేతలు చిన్న నీటి వనరుల పై దృష్టి పెట్టకపోవడంతో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేది కాదు. కానీ రైతు కుటుంబ నేపథ్యం కలిగిన వ్యక్తిగా కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అధికారం లేకున్నా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌తో అనేక ప్రణాళికలు వేసి కాలువల అభివృద్ధి కొరకు ఎంతగానో ఆరాట పడ్డారు. చరిత్ర తిరగ రాసే తీర్పు ఇచ్చిన ప్రజలకు కాలవాల్సిన కీలక సమస్య పై దృష్టి పెట్టి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ వెంట పడి మరీ తన స్వప్నన్ని నెరవేర్చు కోవటం కోసం అక్షరాల రూ.260 మంజూరు చేయించి ఘనత సాధించడంతో ఎమ్మెల్యేతో పాటు మంత్రులు, సీఎం చిత్ర పటాలకు పాలాభిషేకాలు రైతులు నిర్వహించారు.ఎమ్మెల్యేకు స్థానిక రైతులతో పాటు జిల్లా రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.

21న న్యాయ విద్యార్థుల రాష్ట్ర 2వ సదస్సును జయప్రదం చేయాలి

- ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



న్యాయ విద్యార్థులు పౌర సమాజం-రాజ్యాంగం-అనే అంశంపై ఈనెల 21న సుందర విజ్ఞానకేంద్రంలో జరిగే న్యాయ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి కోరారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.న్యాయ విద్యార్థులు చదువుతోపాటు వృత్తిలోని,సమాజంలోని, రాజ్యాంగంలోని, మెళకువలు నేర్చుకోవాలన్నారు.న్యాయవిద్యతో పాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకొని వృత్తినైపుణ్యతను పెంపొందించుకోవాలని కోరారు.నేడున్న పరిస్థితుల్లో రాజ్యాంగానికి ఎదురైన సవాళ్ల వాటి పట్ల న్యాయవిద్యార్థులు అడ్వకేట్స్ వహించాల్సిన పాత్ర గురించి చర్చించడం జరుగు తుందన్నారు.సదస్సుకు ఐలూ ఆలిండియా కార్యదర్శి సురేంద్రనాథ్, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ విశ్రాంత ప్రొఫెసర్ జి.మోహన్‌గోపాల్ పాల్గొని విషయాలపై చర్చిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే.సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడ్క మోహన్, సహాయకార్యదర్శి సిస శ్రీనివాస్, బొల్లెపెల్లికుమార్, చింతల రాజశేఖర్‌రెడ్డి, బోడ్డు కిషన్ ఎండి. నిహాల్ పాల్గొన్నారు.

అమిత్ షాను అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చిత్రపటానికి కాలితో తంతు భువనగిరి పట్టణంలో శుక్రవారం అనుచిత వ్యాఖ్యలు చేసిన దుండగులపై కేసు నమోదు చేయాలని కోరుతూ బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నంద గంగేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆలేరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కె.రజనీకర్‌కు బీజేపీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, జిల్లా అధికార ప్రతినిధి దశరథ,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగి శ్రీనివాస్, ఐడియా శ్రీనివాస్, నాయకులు వడ్డేపల్లి కిషన్,వెంకటేష్, రాజు,మురళి,సంపత్ పాల్గొన్నారు.

ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్‌పవర్ బ్యాటరీలు

- రాష్ట్ర రోడ్లు, భవనాలు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోనే మొదటి సారిగా పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, అయిటిపాముల గ్రామానికి చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో సోలార్ పవర్ బ్యాటరీలు ఏర్పాటు చేయిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఇందిరా మహిళాస్వశక్తి కింద ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువ చేసే సోలార్ బ్యాటరీల ఏర్పాటుకు 50 మందికి రూ.50 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని, దీనికోసం ప్రత్యేకించి మహిళలు పనిచేయాల్సిన అవసరం లేదన్నారు.వారి పని వారు చేసుకుంటూనే నెలకు అదనంగా ఆదాయం పొందవచ్చన్నారు. భూమి లేని నిరుపేదలు కుటుంబాలకు తోడుగా ఉండేందుకు నెలకు 3 నుండి 4 వేల రూపాయల ఆదాయం వచ్చే విధంగా స్వబ్యాగ్స్ ల్యాబ్ సహకారంతో సోలార్ బ్యాటరీ ఎనర్జీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్నీ నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభిస్తే భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణలో ఏ జిల్లాలో జరగని విధంగా ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని , ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఐటిపాములలో 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ ఎనర్జీ బ్యాటరీలను ఏర్పాటు చేసుకునేందుకు 50 లక్షల రూపాయల చెక్కులను అందజేశామన్నారు. ఈ ప్రాజెక్టులో సహకరించే ఒదుకుగాను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్‌ను, వ్యవసాయ శాఖ జేడిని నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుధాకర్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు



తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నూతన విషయాలలో గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలకు కొత్త విషయాలలో సేవలందించే విషయంపై 202 లో స్వబ్యాగ్స్ ల్యాబ్ స్టార్ట్ అప్ కంపెనీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు సాధికారత కల్పించే విధంగా సోలార్ బ్యాటరీ రినివబుల్ ఎనర్జీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సత్య సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సోలార్ ఎనర్జీకి చాలా భవిష్యత్తు ఉందన్నారు.2016లో సోలార్ ఎనర్జీపై అంతా అవగాహన ఉండేది కాదని, ఇప్పుడు ప్రతి జిల్లాలో 50 వరకు సోలార్ ఎనర్జీ యూనిట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శరత్ చంద్ర పవర్,జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్,ఆర్‌డీఓ అశోక్‌రెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకు మృతి

- ఒకరికి గాయాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్





పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లగూడెం స్టేజి వద్ద రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకు మృతి చెందిన ఘటన యాదగిరిగుట్ట మండలం తాళ్లగూడెంస్టేజీ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ వైపు నుండి హైదరాబాద్ వైపు తాళ్ళగూడెం స్టేజి వద్ద మహీంద్రా జైలో టి ఎస్ 08 ఈటి 9099 నెంబర్ కారు ద్విచక్ర టిఎస్ 08 ఫ్ ఆర్ 9318 నెంబరు యాక్టివా వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టింది.దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మడిరెడ్డి సంధ్య(35), దమ్మాయిగూడ, తన కుమారుడు క్రాంతి (15) అక్కడికక్కడే మృతి చెందారు.బైకు నడుపుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'విద్యార్థులు మత్తుకు బానిసలు కావొద్దు'

నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులు మత్తుకు బానిసై జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అదేశానుసారం శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్లో పోస్టర్ ఆవిష్కరణ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్వైజర్ కందుకూరి మంగమ్మమాట్లాడుతూ యువత మత్తుపదార్ధాలకు బానిస కావొద్దు అని అన్నారు. యువకులు జీవితాలపై ప్రభావితం చేసే మాదకద్రవ్య వ్యసనానికి గురికాకుండా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత ఉద్యోగాలను సాధించి కుటుంబంతో పాటు విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు యువకులు గ్రామాలలో ఉన్న నిరక్షరాసులైన వారికి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చైతన్యం చేయాలని,మాదక ద్రవ్యాల వాటి నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, అంగన్వాడి టీచర్లు వెంకటమ్మ, దనమ్మ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రాజకీయ కక్షలతో కేసులు న్యాయస్థానాల్లో నిలవవు'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాజకీయ కక్షలతో కేసులు పెడితే న్యాయస్థానంలో నిలబడమని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు గురువారం ఆయన విలేకరులతో తో మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష సాధింపు తో కేసులు పెట్టడం మానుకొని అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ముందు వచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అంతర్జాతీయంగా అనేక దేశాలు తిరిగి హైదరాబాదుకు ఐటీ కంపెనీల నుండి పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత కేటీఆర్‌కు ఉందన్నారు. రేస్ కేసు రాజకీయ కుట్టలో భాగమే అన్నారు. పర్యావరణ ఎలక్ట్రికల్ వాహనాల వాడకం ప్రభుత్వం ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ పెట్టుబడులు రాబట్టేందుకు ఈ ఫార్ములా రేస్ నిర్వహించి అందుకోసం 55 కోట్లు చెల్లించగా ఆ డబ్బులు ముట్టినట్లు ఫెడరేషన్ ఆఫ్ మోటార్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా వెల్లడించింది అని తెలిపారు అసెంబ్లీలో ప్రభుత్వం చర్చకు అనుమతించకపోవడం సరి కాదన్నారు కేసులు పెట్టడం మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.

30న సీపీఐ శతాబ్ది ఉత్సవ సభ

నవతెలంగాణ-మర్రిగూడ

జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీలో డిసెంబర్ 30న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కిషన్ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.భూస్వామ్య,పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ భూ సమస్యని ఏజెండ తీసుకొని భూ పోరాటాలకు,సామాజిక ఉద్యమాలకు నాంది పలికిన చరిత్ర సీపీఐ పార్టీది అన్నారు.బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతంలో నడుపుతూ అంబేద్కర్ ని అవహేళనగా మాట్లాడడం బిజెపి నిజస్వరూపం బహిర్గతం అయినదని, బిజెపి పార్టీ దళిత,వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకమైన పార్టీ అని అన్నారు. సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,బూడిద సురేష్,బుర్ర శేఖర్, నిరంజన్, రఘుమయ్య, గిరి, కొమరయ్య యాదయ్య, మహేందర్, అంజయ్య, పొట్లగిరి నరసింహ, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నల్లగొండలో ఈనెల 28 ,29, 30వ తేదీల్లో జరగనున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆ సంఘం ఆరవ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో జరుగుతున్నాయన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఏర్పడి పదేండ్లవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను కూడా జరుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ విద్యా విధానాన్ని పటిష్టపరిచి సామాన్యుల అండగా ఉండి, ఉపాధ్యాయుల సమస్యలపై ఎల్లవేళలా పోరాటం చేసే సంఘంగా ముందుండి నడిపిస్తున్నదన్నారు.సామాజిక స్పృహలో భాగంగా అనేక సామాజిక కార్యక్రమాలు కూడా సంఘం నిర్వహిస్తుందన్నారు.పాఠశాల విద్యలో పర్యవేక్షణ అధికారులను రెగ్యులర్ వారిని నియమించాలని, మధ్యాహ్నం భోజనమెనూ చార్జీలను పెంచాలని కోరారు. ప్రమోషన్లను వేసవిలోపుగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర మహాసభలకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్,ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు శ్రీనివాస్, విద్యాకమిషన్ చైర్మెన్ ఆకు మురళి హాజరవుతున్నారని చెప్పారు.మండలంలోని ఉపాధ్యాయులంతా అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాములు, యూటీఎఫ్ రాష్ట్ర సభ్యురాలు అరుణ, మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు అద్దె భవనం కావలెను

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ను నిర్వహించుటకు అద్దె భవనం కావలెనని సంభందిత కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 640 మంది విద్యార్థులకు సరిపడ వసతులతో కూడిన భవనం అద్దె కు ఇవ్వడానికి ఆసక్తి గల వారు నకిరేకల్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల చిరునామాలో గాని, 7995010663 నెంబర్‌కు సమాచారం అందించాల్సింగా కోరారు.

'జీనియస్'లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని జీనియస్ పాఠశాలలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జీసస్‌కు సంబంధించిన నాటికలు, నృత్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేరీమాత,జీసస్, శాంతక్లాజ్ వేషధారణలో ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ పాఠశాల ప్రిన్సిపాల్ బి.స్వర్ణలత,ఏఓ జి.రవి, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జక్కిడి ప్రతాప్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

జక్కిడి ప్రతాపరెడ్డి ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో ఆయన 10వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ జక్కిడి ప్రతాపరెడ్డి చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మెన్‌గా ఏకదాటిగా 18 ఏండ్లు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ప్రతాప్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస్‌చారి,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గోశిక కరుణాకర్, రాగిరి కిష్టయ్య, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,చిర్క సంజీవరెడ్డి,దేవేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జక్కిడిరాంరెడ్డి,అంజిరెడ్డి, పెద్ద కొండూరు గ్రామ శాఖ కార్యదర్శి జక్కిడి రమణారెడ్డి, కొండే శ్రీశైలం, కొంత శ్రీనివాస్‌రెడ్డి,ఎలకరాజు యాదగిరి, సంజీవ, లక్ష్మయ్య, దాసు, అంజిరెడ్డి, కడగంచి రాజు, జేజే.రెడ్డి,కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు అడిగితే అరెస్టు చేస్తారా?

నవతెలంగాణ-అడ్డగూడూరు

నూతన జాతీయ విద్యా విధానంరద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపి, కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ సంఘం నాయకులు చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వలిగొండ, ఆలేరు, సంస్థాన్‌నారాయణపురం, భువనగిరి మండలాల్లో ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు.

వ్యాధులను నివారించడానికి జీవాలకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-రామన్నపేట



గొర్రెల, మేకలకు ఈ సీజన్‌లో వచ్చే పుర్రు వ్యాధులను నివారించడానికి టీకాలను జీవాలు గ్రహించాలని యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల క్రాంతికుమార్ సూచించారు.శుక్రవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాలకు టీకాలు వేశారు.ఈ టీకాలను ప్రతిఒక్క గొర్రెల పెంపకదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి చల్లపద్మ, ఆనంద్, డైరెక్టర్ ఆవుల శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ కప్పల భానుచందర్, ఆవులభగవంతం, చల్లయాదయ్య, బోయిని సత్తయ్య, ఆవుల మహేష్ పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యల్ని వక్రీకరించడం సమంజసం కాదు

నవతెలంగాణ-తుంగతుర్తి

పార్లమెంటు చర్చల్లో భాగంగా అమిత్‌షా, అంబేద్కర్‌కి కాంగ్రెస్ చేసిన అవమానాల్ని వివరిస్తున్న క్రమంలో చేసిన వ్యాఖ్యల్ని తప్పుడు అర్థాలు చూపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమస్యలు మాట్లాడుతూ అంబేద్కర్‌ని రెండుసార్లు ఓడించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచన బిజెపికి లేదన్నారు.

ప్రజల అవసరాలకనుగుణంగా పార్టీలు పనిచేయాలి

- తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీలు పనిచేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ జిల్లా ప్లీనరీని దేశపాక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. తప్పు చేసిన వ్యక్తులే అసెంబ్లీని అడ్డుకోవడం చట్టవిరుద్ధమన్నారు. ఒక వ్యక్తి కోసం పార్టీ నడిస్తే అది రాజరికమవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలపై భారంగా మారుతుందన్నారు. జిల్లాలోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు తెలిపారు. హైద్రాబాద్ దగ్గరలో ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిధులు దుర్వినియోగమయ్యాయన్నారు. అంతకుముందు పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధర్మార్జున పార్టీ జెండావిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా దేశపాక శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా గంగసాని శ్రీనివాస్‌రెడ్డి,



ఉపాధ్యక్షునిగా డాక్టర్ నకరకంటి అశోక్, సహాయ కార్యదర్శులుగా ఆంజనేయచారి, మందాల బాలకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఈ ప్లీనరీలో రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మల్గ యాదయ్య, మండల నాయకులు బల్కె నర్సింహా, జమ్మిగిరి బాబు, గోవర్ధన్, యాదగిరి, అశోకచారి, దయానంద, కూన యాదయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం అన్ని రూట్లలో బస్సులు నడపాలని ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

విద్యార్థుల సమయానికి అన్ని రూట్లలో బస్సులు నడపాలని చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.శుక్రవారం నేలపట్ల, కుంట్లగూడెం,సింగరాయచెరువు, మందోళ్లగూడెం గ్రామాల మీదుగా నడిచే చౌటుప్పల్ వలిగొండ బస్సును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ ఆధ్వర్యంలో మందోళ్లగూడెం స్టేజి వద్ద వర్షం పడుతున్న లెక్కచేయకుండా బస్సు ముందు రోడ్డుపై విద్యార్థులతో బైఠాయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమయానికి అనుగుణంగా అన్ని రూట్‌లలో బస్సులు నడపాలన్నారు. నేలపట్ల, కుంట్లగూడెం గ్రామల మీదుగా నడిచే బస్సు నెలరోజులుగా రాకపోవడం ఆ గ్రామాల విద్యార్థులు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ బస్సు కోసం రావాల్సివస్తుండడంతో విద్యార్థులకు



ప్రతిరోజు ఇబ్బందిగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,జీఎంపీఎస్ నాయకులు కొండే శ్రీశైలం, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బోదాసు నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు రుద్రగోని మధు,జంగిలి సాయినాథ్, మాధగోని లింగస్వామి,దబ్బటి వంశీ,దొడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తివేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తివేయాలని బిఆర్‌యస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా ఎదుర్కొలేక తప్పుడు కేసులు పెడుతూ అర్థం లేని ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కేటీఆర్‌ను ఎలాగైనా జైలుకు పంపాలనే కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఫార్ములా ఈ రేసు హైదరాబాదు నగరాన్ని విశ్వ నగరాల సరసన చేర్చిందన్నారు. ఇందుకోసం ఖర్చుపెట్టిన 55 కోట్ల రూపాయలు ముట్టినట్లు ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా వెల్లడించిందని ఇందులో అవినీతిఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. రాజకీయపక్ష తప్ప మరొకటి లేదన్నారు. ఈ రేసు నిర్వహించిన తర్వాత తెలంగాణకు సుమారు 700 కోట్ల రూపాయల ఆర్థిక లబ్ధి చేకూరిందని నీల్సంస్పోర్ట్స్ అనాలసిస్ సంస్థ తెలిపిందని వివరించారు. ఆతిథ్య నగరంగా హైదరాబాదు పరపతి పెరిగిందన్నారు. రోజురోజుకూ నీచరాజకీయాలకు పాల్పడుతూ కాంగ్రెస్ మరింత దిగజారుతుందన్నారు. ఉద్యమం నుంచి వచ్చిన పార్టీ బెదిరింపులకు భయపడదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంధాలయా సంస్థ జిల్లా మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,నాయకులు ఉప్పల ఆనంద్, బండారు రాజా, నెమ్మది భిక్షం, జీడీ భిక్షం,బూర బాలసైదులు, ఈదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
శనివారం | డిసెంబర్ 21, 2024 | www.navatelangana.com

బునాదిగాని కాల్వకు రూ.265 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-అడ్డగూడూరు

సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గత సెప్టెంబర్-10,11వ తేదీల్లో జిల్లావ్యాప్తంగా మోటార్ సైకిల్ యాత్రను అడ్డగూడురు మండలం నుంచి ప్రారంభించి జిల్లావ్యాప్తంగా బునాదాగాని కాల్వకు నిధులు మంజూరు చేసి గోదావరి జలాలు అందించాలని యాత్ర చేపట్టామని ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.బునాదిగాని కాల్వకు ప్రభుత్వం రూ.265 కోట్లు మంజూరు చేసిందన్నారు. దేశంలో,రాష్ట్రంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజాసమస్యలే ఎజెండాగా పనిస్తున్న కమ్యూనిస్టు పార్టీగా ప్రజలు గౌరవిస్తున్నారన్నారు.మండలం వెనకబాటుకు గురవుతుందని, కానీ అధికారులు మాత్రం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరందించాలన్న సోయి మాత్రం ప్రభుత్వానికి లేదన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు శుక్రవారం, గోపాలమిత్ర సెంటర్ తాల్లగూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స అందించారు. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. చూడి పరీక్షలు చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు, కాల్షియం టానిక్‌లు ఇచ్చారు. రైతులకు కృత్రిమగర్భధారణ, మేలు జాతి పాడిపశువుల పై అవగాహన కల్పించారు. విటమిన్ ఇంజక్షన్లు ఇచ్చారు. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఎస్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శివరామకృష్ణ, ఆలేరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కృష్ణ చైతన్య, సూపర్వైజర్ భానుచందర్, పశు వైద్య సిబ్బంది, లోకల్ డెయిరీ చైర్మెన్ కొమ్మగాని భాస్కర్, సుధగాని కరుణాకర్, గోపాలమిత్రలు భరత్, నర్సింహులు, నరసింహ పాల్గొన్నారు.

క్రీడలలో గెలుపోటములు సహజం

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



క్రీడలలో గెలుపోటములు సహజమని,ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి స్ఫూర్తినిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో 20 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌పిఎల్ క్రికెట్ మ్యాచ్ శుక్రవారం జరిగిన ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ,అందువల్ల ప్రతి ఒక్కరు బాగా కష్టపడి పని చేసి పైకి రావాలని పిలుపునిచ్చారు. ఎన్ జి కళాశాల మైదానాన్ని భవిష్యత్తులో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా అభివృద్ధి లో భాగంగా ఎస్ఎల్ బిసీ కి 4000 కోట్ల రూపాయలను మంజూరు చేయించి టన్నెల్ తవ్వే మిషన్ బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, రెండు మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ద్వారా నీళ్ల నింపి నల్గొండ పట్టణం సమీపంలోని చర్లపల్లి వరకు మీరు ఇస్తామని తెలిపారు. ఎం జి యూనివర్సిటీలో రెండు కొత్త బ్లాక్ లు నిర్మిస్తున్నామని, ఐటి టవర్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, లతీఫ్ సాబ్ గుట్టను 107 కోట్ల రూపాయలతో టూరిజం కేంద్రంగా మార్చేందుకు టెండర్లు పిలవడం జరిగిందని, రాబోయే నాలుగేళ్లలో నల్గొండను బంగారు కొండగా చేస్తానని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ జామ్ ను నియంత్రించేందుకు ఉద్దేశించి చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రన్నర్స్ విన్నర్స్ కు ట్రోఫీలను అందజేశారు. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 200 మంది రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూనే శారీరకంగా దృఢంగా ఉండాలని, ఆరోగ్యంతో పాటు ,చదువు పైన దృష్టి సారించాలని క్రీడాకారులతో కోరారు. గెలుపొందిన జట్లకు ఆమె అభినందనలు తెలిపారు. ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో అతి ముఖ్యమని, ఓడినవారు, గెలిచినవారిని స్ఫూర్తిగా తీసుకొని ఆటలాడాలని పిలుపునిచ్చారు .జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మిషన్ పరివర్తన తీసుకురావడం జరిగిందని, దీనికి అందరు సహకరించాలని కోరారు . అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ అధికారులు



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని రాయినిగూడెం సహకార సంఘం కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సహకార సంఘం పనితీరును వారు పరిశీలించారు. సంఘం పరిధిలో ఉన్న రైతుల వివరాలను సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందుతున్న వివిధ రకాల సేవలను వారు పరిశీలించారు. రైతాంగానికి సహకార సంఘానికి మధ్య ఉన్న సమన్వయాన్ని అడిగి తెలుసుకున్నారు వ్యవసాయ సంబంధిత ఎలాంటి సేవలను పొందుతున్నారో రైతులను అడిగి వివరాలు సేకరించారు. సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు నాబార్డ్ అధికారులు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం నాబార్డ్ అధికారులను రాయని గూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాబార్డ్ అధికారులు ఆదిత్యానికం, స్వప్నిల్, నల్గొండ జిల్లా మేనేజర్ ఎం శ్రీనివాస్, నేరేడుచర్ల బ్రాంచ్ మేనేజర్ సతీష్, రాయినిగూడెం సహకార సంఘం సీఈవో నిడిగొండ కనకయ్య, సిబ్బంది అంజి, శ్రీనివాస్, హరీష్, వెంకటేశ్వర్లు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు శుక్రవారం, గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మాజీ సర్పంచ్ భీమగాని రాములు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నమిలే వెంకటేష్, సత్యనారాయణ, స్వామి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలకు తరలిన రైతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డైమండ్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా, రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శనకు ఆలేరు మండలం నుండి రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తరలివెళ్లారు. రైతుసదస్సులో రైతులు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, నూతన విత్తనాలు, చిరుధాన్యాలు, డ్రోన్ పరిజ్ఞానం, లాభసాటి వ్యవసాయ సాగు విధానాలపై ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన ,పశు విశ్వవిద్యాలయాల పలు ప్రయివేట్ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. రైతులు శాస్త్రవేత్తల చర్చాగోష్టి కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలలో సమస్యలపై సలహాలు, సూచనలు చేశారు. వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తూ అధిక ఆదాయం గడిస్తున్న ఆదర్శరైతులతో రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ రంగంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం తీసుకువచ్చిన మార్పులను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు నాగార్జున, శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

బస్సుజాతాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేతెపల్లి



ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్సు యాత్రను ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ అన్నారు. కేతేపల్లి మండలకేంద్రంలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15న సీఐటీయూ ప్రారంభించిన బస్సుజాతా తెలంగాణ రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాల పర్యటించి 25 తేదీ న ఉదయం 8 గంటలకు నల్లగొండ జిల్లా గడియారం సెంటర్ చేరుకుంటున్న సందర్భంగా శుక్రవారం ప్రచార కరపత్రాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశాకార్యకర్త తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.తమ న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు జరిగే పోరాటాలకు సిద్ధంకావాలని చెప్పారు.ఈ ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తల సంఘం నాయకులు మంజుల విజయారాణి, నాగలక్ష్మి, పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుండ్ల అచ్చాలు డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సంఘం మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల పెండింగ్ పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి ఆరులైన వాళ్లందరికీ పెన్షన్లు ఎక్స్రేషియాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తాటి చెట్లు ఎక్కి,కల్లు గీసే కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఇచ్చే సేఫ్టీ మోకులను అందరి కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మామిడి హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుణగంటి కృష్ణ, గుణగంటి భిక్షం, నకరికంటి రాములు,నాతి వెంకట్రామయ్య,గుండాల యాదయ్య,ఊడుగు సత్తయ్య,మాదగోని దేవయ్య, కొంపల్లి వెంకన్నగునుగుంట్ల నాగయ్య బూరుగు శ్రీను, పాలెం సత్తయ్య ,నాతి ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

జనవరి 25నుండి 28వరకు జరిగే సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జనవరి 25నుండి28వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి కోరారు.సీపీఐ(ఎం) కనగల్ మండల సమావేశం వేముల నాగయ్య భవన్‌లో నెలగొండరాశి లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినా ప్రజాసమస్యలు పరిష్కారం కాలేదన్నారు.యువత నిరుద్యోగ కొలువులు రాక అనేక సమస్యలతో సతమవుతుందన్నారు. వృత్తిదారులకు పనులు దొరకని పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందని స్థితి ఉందన్నారు. ప్రజా వ్యతిరేకంగా ఉందని బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తెస్తే 6 గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. పేదలు ఇండ్లు ఇండ్ల స్థలం లేక ఎదురు చూస్తున్నారని తెలిపారు.మహాసభల జయప్రదానికి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి కానుగు లింగస్వామి. మండల కమిటీ సభ్యులు ఎండీ అక్రమ్ సుల్తానా బోగరి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

రైతువేదిక వ్యధలు తీరేదెన్నడో



- కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు
- మద్యం ప్రియులకు అడ్డాగా మారిన కార్యాలయం

నవతెలంగాణ-మోటకొండూరు

నూతన మండల కేంద్రములో నాటి ప్రభుత్వం రైతువేదికను మండలకేంద్రానికి సమీపంలో నిర్మించారు.తద్వారా రైతులందరూ సమూహంగా ఒకే చోట కూర్చుని పంటల దిగుబడి చేనులో ఎదురయ్యే సమస్యల అవగాహనా సదస్సులు, వివిధ రకాల సమావేశాలు నిర్వహిస్తారు.ఫలితంగా రైతులకు మేలు జరుగుతుందని అనుకున్నప్పటికీ శూన్యమే తప్పా ఎటువంటి ప్రయోజనం లేదు.మండలకేంద్రంలో ఉన్న రైతువేదిక వద్ద కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయంలోకి వెళ్ళాలంటే ర్యాంపు కూడా లేకపోవడం వృద్ధ రైతులకు ఇబ్బందికరంగా మారింది.మెట్లు లేకపోవడం. కిటికీలు లేవు. పడమర దిశగా తలుపులు ఉన్నప్పటికీ ఎప్పుడూ మూసీ వుంటాయి. కార్యాలయానికి వెళ్ళాలంటే ఉత్తరం వైపు నుండే వెళ్ళాలి. ఇది తెలియని మారుమూల ప్రాంతాల నుండి వచ్చే రైతులు పడమర ఉండే తలుపులు మూసివేసి ఉండడంతో వెనుదిరిగి వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఇక లైటింగ్ ఏర్పాట్లు గాని, ఫ్యాన్లు వంటివి లేవు.వాష్‌రూమ్‌లు లేకపోవడంతో కార్యాలయానికి వచ్చిన రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. కరెంట్ సదుపాయం కూడా లేదు.ముఖ్యంగా మంచినీటి సౌకర్యం లేకపోవడంతో రైతులు దాహార్తిని తీర్చుకోవాలంటే మండల కేంద్రానికి వెళ్ళాల్సిన పరిస్థితి. ఇక కార్యాలయంలో పని చేసే అధికారులు సిబ్బంది అందరూ మహిళలే కావడంతో వారికి ఎటువంటి భద్రత లేకపోవడం, పైగా కార్యాలయం ఎదురుగా సాయంకాలం కాగానే మద్యంప్రియులకు రైతువేదిక ఒక అడ్డాగా మారిపోయింది.ఉదయం చూసే సరికి కార్యాలయం ఎదురుగా మందు సీసాలు, బీరుసీసాలతో వెలుస్తున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా రైతువేదికలోని సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారు.రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకొని కనీససౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

అమృత్ పనులు వేగవంతం చేయాలి

- పనులను పరిశీలించిన పబ్లిక్ హెల్త్ అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అమృత్ పథకం కింద మిర్యాలగూడలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలో 170 కోట్లతో అమృత్-2 పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో 85 కోట్లతో డ్రైనేజ్ పనులు చేశామని, ఆ పనుల్లో మరమ్మత్తులు, గ్యాప్ పురించడం, కొత్త లైన్లు చేస్తున్నామని తెలిపారు 26 కిలోమీటర్ల మేర డ్రైనేజ్ గ్యాప్ క్లోజింగ్, మ్యాన్ హెూల్ రిపేర్ చేస్తున్నామని చెప్పారు. 90 కిలోమీటర్లు పైప్లైన్ క్లీనింగ్ చేస్తున్నామని 110 కిలోమీటర్లు కొత్త లైన్లు వేస్తున్నామని తెలిపారు. ఇంటింటికి నల్ల కలెక్షన్ అందిస్తామని కొత్తగా తాళ్లగడ్డ వద్ద సిక్స్ ఎమ్ ఎల్ డి ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 93.4 కోట్లతో మంచినీటి సరఫరా కోసం పనులు చేస్తున్నట్లు తెలిపారు ఇందులో 11 మంచి నీటి ట్యాంకులు ఉన్నాయని, 96 కిలోమీటర్ల వరకు వాటర్ పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్ద దేవులపల్లి వద్ద ప్రస్తుతం 10 ఎమ్ ఎల్ డి ఫిల్టర్ బెడ్ ఉందని అదనంగా 20 ఎమ్ ఎల్ డి ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల ఫీడర్ లైన్స్, 12 కి.మీ పంపింగ్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో 7 నెల్లా కలెక్షన్ అందించేందుకు లక్షణం పెట్టుకున్నామన్నారు. ఈ పథకం కింద కేఎస్ఆర్ కంపెనీ పనులు నిర్వహిస్తుందని ఐదు సంవత్సరాలు నిర్వహణ బాధ్యత వాళ్లదేనని ఆ తర్వాత మున్సిపాలిటీకి అప్పగిస్తారని చెప్పారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఈఈ సత్యనారాయణ, డి మనోహర్, ఏఈ సాయి తేజ, మున్సిపల్ డి ఈ వెంకన్న, నరేందర్, కాంట్రాక్టర్ అమరేందర్ రెడ్డి ప్రాజెక్టు మేనేజర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని నెరవేర్చాలి



నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో విఫలమవుతుందని విమర్శించారు, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తాని చెప్పిన ప్రభుత్వం ఇంకా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కింద రైతులకు ఇప్పటివరకు వర్షాకాలం పంటసాయం అందలేదని తెలిపారు, వెంటనే ప్రభుత్వం రుణమాఫీతో పాటు రైతు భరోసా నిధులను రైతుఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇండ్లు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.రేషన్‌కార్డు లేనివారికి వెంటనే కొత్త రేషన్‌కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్ వల్లూరు శ్రీశైలం, పరసగోని యాదయ్య, కక్కునూరినగేష్,పెదగాని నర్సింహ, రావుల నర్సింహ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు కట్ట లింగస్వామి, పరసగోని రాములు, నర్సింహ, రాములు, ముసుకు బుచ్చిరెడ్డి, కర్నాటి యాదయ్య, దుబ్బాక శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఎన్నో హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలలో నేటికీ రూ. రెండు లక్షల రుణమాఫీ అమలు చేయలేదన్నారు.దీంతో రైతులంతా ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.వానాకాలం, యాసంగి సీజన్లకు రైతు భరోసా నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నారన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసానిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ఎస్.కె జమీరుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యానాల కృష్ణారెడ్డి, బిచ్చినేపల్లి ప్రకాష్‌రావు, మర్రి వెంకటయ్య, ఒంటెపాక వెంకటేశ్వర్లు, లగిసెట్టి శ్రీనివాసులు, గింజల లక్ష్మి, వంటపాక కృష్ణ, మర్రి బక్కయ్య, ఒంటెపాక జమదగ్ని పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు తుంగతుర్తి మండలనకు చెందిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు 48 గంటల పాటు జిల్లా వైద్య శాఖ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమను రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పారని అన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం తాము 18 సంవత్సరాల పైగా విధులు నిర్వర్తిస్తూ చేస్తున్న కృషిని గుర్తించి వ్రాత పరీక్ష లేకుండా తమను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని 48 గంటల పాటు నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలంకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఏఎన్ఎంలు స్వప్న, భారతి, కమల, రజిత, మమత పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-మునగాల

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిం చాలనికోరుతూ చలో హైదరాబా ద్ తరలి వెళ్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్టు చే శారు.ప్రభుత్వ ముందస్తు అరెస్టు లను ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శివ తీవ్రంగా ఖండించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పెం డింగ్‌లో ఉన్న ఉపకార వేతనా లు,ఫీజు రియంబర్స్మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆ యన డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఏఐఎస్ఎఫ్ నా యకులు అమరోజు చందు, వాసు, శివ, ముస్తఫా వున్నారు.

స్వర్ణోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలకపట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయ అంతర్భాగమైన శ్రీ పాండురంగ స్వామి భజన మండలి జనవరి నెల 4,5,6వ తేదీలలో నిర్వహించనున్న స్వర్ణోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని భజన మండలి స్వర్ణోత్సవ నిర్వహణ కమిటీ శుక్రవారం ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు ఆనవాలైన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని భక్తి మార్గంలో నడిచి తరించే భాగ్యం కలిగినందుకు అదృష్టవంతులమని అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కండేశ్వర స్వామి దేవాలయ మాజీ ప్రధాన కార్యదర్శి భోగ స్వామి,భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశం,ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, కోశాధికారి కొంగరి పండరీనాథ్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, మాజీ కార్యదర్శి దేవరకొండ అశోక్,రుద్ర భాస్కర్, ఎలగందుల రవీందర్,పొట్టబత్తిని లక్ష్మయ్య సీత పాండు,నాగేష్, తదితర సభ్యులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన త్రిబుల్ ఆర్ బాధితులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల త్రిబుల్ ఆర్ బాధితులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులను కలిసి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలని వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్,భువనగిరి,వలిగొండ,గజ్వేల్ భూ నిర్వాసితులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్ ,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ జై రామ్ గడ్కారీని కలిశారు.,నార్త్ సైడ్ RRR అలైన్మెంట్‌ను 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల కు మార్చాలని కోరారు.RRR అలైన్మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భాగాన ORR నుండి 40 కిలోమీటర్లకి మార్చారని, నార్త్ సైడ్ RRR అలైన్మెంట్‌ను 28 కిలో మీటర్లకి చేయడం వలన చౌటుప్పల్,భువనగిరి,గజ్వేల్ మున్సిపాలిటీ ప్రాంతాలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని తెలిపారు.హెచ్ఎండిఏ ప్లాట్లు,విలువైన భూములు,గృహాలు కోల్పోతున్నామని, RRR అలైన్మెంట్ నీ సౌత్‌సైడ్ లాగా ORR నుండి 40 కిలోమీటర్లకు మార్చి మాకు న్యాయం చేయాలని కోరారు.అనంతరం మంత్రి నితిన్‌గడ్కరి స్పందిస్తూ త్రిబుల్‌ఆర్ అలైన్మెంట్‌పై పునరాలోచన చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, త్రిబుల్‌ఆర్ భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగంగౌడ్,దబ్బేటి రాములు గౌడ్,జాల వెంకటేష్‌యాదవ్,బోరెం ప్రకాష్‌రెడ్డి,కొడారి నర్సింగరావు,మోదుగు అనిల్‌రెడ్డి, సందగల్ల మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని శుక్రవారం రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయలేదన్నారు.పెండింగ్‌లో ఉన్న రుణమాఫీని వెంటనే రైతు ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు.మూడు దపాలుగా ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ, రైతు భరోసా రాక ప్రయివేట్‌వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, మండలనాయకులు వేముల లింగస్వామి, యాసరాణి శ్రీను, కొంక రాజయ్య, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పల్లెపాడు గ్రామ శాఖ కార్యదర్శి గుండెపోటుతో మృతి

- సంతాపం తెలిపిన ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి ధార లక్ష్మయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.అతని మృతదేహంపై ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. అతి చిన్న వయస్సులోనే పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఎదిగి పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న తరుణంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. దార లక్ష్మయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్‌కుమార్, ఆ పార్టీ మండలకార్యదర్శి పెండ్యాల శంకర్, చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్, సీనియర్ నాయకులు వెంపటి శ్రీనివాస్,సంగిశెట్టి శ్రీనివాస్, పులుసని అనంతరెడ్డి, వెంకటయ్య, దుబ్బ నరసింహ. తోడుసు సైదులు ఆలకుంటనర్సింహ, తీగల పిచ్చిరెడ్డి, తీగల మల్లారెడ్డి, వనం అమర్, వనం శ్రీనివాస్,యోగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి దశలో 50వేల ఎకరాలకు సాగునీరు

- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తిచేసి చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 35 కోట్ల రూపాయలు వారం రోజుల్లో విడుదల చేయనున్నదని, అందువల్ల ఇంజనీరింగ్ అధికారులు కాలువల నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేయాలని, వెంటనే అన్ని చెరువులను నీటితో నింపి 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. కాగా ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నకిరేకల్, మునుగోడు, నల్గొండ, తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందనున్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి ఉన్నారు.



ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పెద్దవూర

ఆశావర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయు మండల కమిటీ సభ్యులు ఎస్కే భషీర్ అన్నారు. ఈ నెల 25న ఆశావర్కర్ల జాత నల్గొండ కు చేరుకుంటున్న సందర్భంగా మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు కరపత్రాలు ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాల న్నారు. ఏడాదిగా సమస్యలు పరిష్కరిస్తారని ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో సీఐటీ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అలగడప గ్రామంలో స్థానిక సంఘ కాపరి సామెల్ మరియమ్మ దంపతులు, విజయరాణి పాస్టరమ్మ సంఘ పెద్దల సహకారంతో సీయోను ప్రార్థన మందిరంలో గురువారం రాత్రి గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఆరాధన కార్యక్రమానికి అలగడప గ్రామ వాసులైన టి ఎస్ ఆర్ తురక నాగరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో తన అక్క సైదమ్మతో కేక్ కట్ చేపించడంతోపాటు తమ వంతుగా 250 మందికి అన్న ప్రసాద వితరణ చేసి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిక్షం యాదవ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

టీడీపీ సీనియర్ నాయకుడు నల్లమెట్ల బిక్షంయాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ శుక్రవారం గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహంపై పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట చిరుమరి కృష్ణయ్య, టిడిపి రాష్ట్ర నాయకుడు జడ రాములుయాదవ్, యాదవ సంఘం నాయకులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, రామలింగయ్య యాదవ్, వెంకన్నయాదవ్, ఎర్రయ్య యాదవ్, బిక్షం యాదవ్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్స్ ఈనెల 28, 29, 30 తేదీల్లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బకాల్ వాడి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు, కోడి రెక్క జయరాజు, ప్రధాన కార్యదర్శి ఎండి సాజిద్ అలీ కోరారు, శుక్రవారం పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన విద్యాసదస్సులు భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతోంది. ప్రొఫెసర్ కె నాగేశ్వర్, ప్రసంగం ఉంటుందన్నారు.విద్యలో రాజ్యాంగ విలువలు సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కే శ్రీనివాస్ ప్రసంగం ఉంటుందన్నారు. జాతీయ విద్యా విధానం -ప్రభుత్వ విద్యపై ప్రభావం, అనే అంశంపై ఎస్ ఎఫ్ ఐ జాయింట్ కార్యదర్శి కుమారి ఆయుషే ఘోష్ ప్రసంగం ఉంటుందని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని కోరారు. పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం దా శివ, నెహ్రు, శ్రీనివాస్ మాధవి, దేవి, శైలజ, అజ్మత్ అలీ, జియావుద్దీన్, వెంకటయ్య, సైదులు, దయాకర్ రెడ్డి గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

జూడో రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ జిల్లా కేంద్రంలో ని ర్వహించిన సీఎంకప్ జూడోపోటీలలో మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు కనుకు శ్రీజ, జంగ్గీగణేష్, ఖమ్మంపాటి వర్షిణీ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ గేమ్స్‌లో శ్రీ కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ప్రథమస్థానంలో నిలిచి ఈనెల 27న కరీంనగర్ నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక కావడం చాలా గొప్ప విషయమని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మట్ట చెన్నయ్యగౌడ్ తెలిపారు. విజేతలైన విద్యార్థులను ఆ పాఠశాల చైర్మన్ మట్ట సబితా, ఉపాధ్యాయులు కోచ్ ఆంజనేయులు, తల్లిదండ్రులు అభినందించారు.

'నిస్వార్థ నాయకుడు నల్లమెట్ల బిక్షం'

నవతెలంగాణ-వేములపల్లి

నిస్వార్థ నాయకుడు నల్లమెట్ల బిక్షం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పచ్చురుగడ్డ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నల్లమెట్ల బిక్షం (57) మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నల్లమెట్ల బిక్షం గత 40 ఏండ్లుగా సిపిఐ, టిడిపి పార్టీలో నాయకుడిగా మంచి పేరు పొందారన్నారు. ఆదర్శ లిఫ్ట్ వైస్ చైర్మన్‌గా, పిఎసిఎస్ శెట్టిపాలెం డైరెక్టర్‌గా పని చేశారన్నారు. బిక్షం మృతి ఉమ్మడి దొండ వారి గూడెం గ్రామానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాదూరి గోవర్ధన, చిరుమల్ల బిక్షం, వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని జక్కలవారిగూడెం గ్రామానికి చెందిన జక్కుల మల్లయ్య అనారోగ్యానికి గురి కావడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జక్కుల శ్రీను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలకు అందాల్సిన ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే రాజన్న లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల మహేష్, మాజీ ఉపసర్పంచ్ జక్కులనర్సింహ, దోటిమహేష్, దాసరి సురేష్, జక్కుల నాగరాజు, దాసరి శేఖర్ పాల్గొన్నారు.

బైక్ దొంగల ముఠా అరెస్టు, రిమాండ్

- నిందితుల నుంచి 17 బైక్లు స్వాధీనం
- చోరీలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి
- దేవరకొండ డీఎస్పీ గిరిబాబు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగల ముఠాను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు దేవరకొండ డీఎస్పీ గిరిబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం, చింతపల్లి గ్రామానికి చెందిన భక్కోజు శివ అలియాస్ లడ్డు, గౌతం అలియాస్ చింటూ, వరికుప్పల అశోక్, సురకాపు శివ అలియాస్ కరీంలు అనే నలుగురు స్నేహితులు ఒక ముఠాగా ఏర్పడి కొండమల్లేపల్లి, దేవరకొండ, చింతపల్లి, గుడిపల్లి, పీఏ పల్లి మండలాల పరిధిలో రాత్రిపూట ఇండ్ల ముందు, షాప్ల ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఫేక్ తాళాలతో చోరీ చేసి ఇతరులకు ఎవరికి పడితే వారికి తక్కువ డబ్బులకు బైక్లను అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలో చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి నలుగురు ఒక టీంగా ఏర్పడి తరచు బైక్ చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గత కొద్ది రోజుల నుండి ఆయా ప్రాంతాలలో ఇంటి ముందు ఉన్నటువంటి ద్విచక్ర వాహనాలు చోరీకి గురి అవుతుండడంతో బైకు దొంగల ముఠాను పట్టుకునేందుకుగాను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, ఎసై రామ్మూర్తి, ఎస్సై నర్సింలు పోలీస్ ఐడి పార్టీ సిబ్బంది ఒక టీం గా ఏర్పడి ప్రత్యేక బృందాలతో సాంకేతిక పరిజ్ఞానంతో బైకు చోరీలకు పాల్పడుతున్నటువంటి ముఠాను గుర్తించి శుక్రవారం ఉదయం నమ్మ దగిన సమాచారం మేరకు కొండమల్లేపల్లి చౌరస్తా సెంటర్ వద్ద



వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో బైకు దొంగల ముఠాను పట్టుకోవడం జరిగిందని ఇట్టి నిందితుల నుంచి పది లక్షల రూపాయల విలువ చేసేటువంటి 17 బైక్‌లను స్వాధీనం చేసుకొని దేవరకొండ, కొండమల్లేపల్లి, గుడిపల్లి, చింతపల్లి, మాడుగుల, యాచారం పలు పిఎస్ లలో 17 కేసులు కట్టడం జరిగింది. 15 బైకులకు సంబంధించి కేస్ లను రిపోర్టు చేయడం జరిగిందని మరో రెండు బైక్‌లకు సంబంధించినటువంటి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రజలు తమ విలు వైనటువంటి వస్తువులను, వాహనాల విషయంలో జాగ్రత్త వహించాలని రాత్రి వేళలో ఇంటి మదు గానీ రోడ్ల పైన గాని తమ వాహనాలను పార్కింగ్ చేయకుండా ఇంటి పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని గేటు లోపల వాహనాలను పార్క్ చేసుకొని సెంటర్ లాక్ లు వేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా వాహనాలు చోరీకి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇట్టి బైక్ దొంగల ముఠా కేసును చేదించి పట్టుకున్నటువంటి సిఐ, ధనుంజయ గౌడ్, ఎస్ఐ రామ్మూర్తి, నరసింహులను మరియు ఐడి పార్టీ సిబ్బంది హేము నాయక్, భాస్కర్ ,వెంకటేష్, శేఖర్ రెడ్డి, మరియు హోంగార్డ్ లక్ష్మయ్య, రమేష్ లను అభినందిస్తున్నట్లు వారు తెలిపారు.



ఆటో యూనియన్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఆటో ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు ఇవ్వడంతో స్థానిక ఆటో కార్మిక నాయకులను శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ యొక్క అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు, బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిల్ హీరే కార్ రమేష్ జి అన్నారు. తెల్లవారక ముందే ఆటో డ్రైవర్ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కి తెలంగాణ ఉద్యమకారులతో వెళ్లి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశా వర్కర్లను, టీచర్లను, మహిళా సంఘాల ను, రైతులను, శుక్రవారం నాడు ఆటో కార్మిక సంఘాలను అరెస్టు చేయడం వారి హక్కులను తుంగలో తొక్కుడమేనన్నారు. ఫ్రీ బస్సు పెట్టి ఇప్పటికే ఆటో కార్మికుల నడ్డి విరిచిందన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, దేశ నాయక్, పి సత్యనారాయణ ,రామస్వామి ,పల్లవోలు శ్రీను, ఆటో యూనియన్ నాయకులు టిఆర్ఎస్ ఆటో కార్మిక జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ,ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు నూకం శ్రీను, షేక్ మన్సూర్, జి వెంకటేశ్వర్లు, బి అంజి, మంత్ర నాయక్ ,టి శ్రీను ,వేముల నాగరాజు, డి శరత్ జి సాగర్ జటావత్ ముని నాయక్, ఎన్ శ్రీను ఐ ఎన్ టి యు సి నాయకులు బద్రి ,విజయ్, కిషోర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్పీ కాల్వ ఆక్రమణతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్ఎస్పీ కాల్వ ఆక్రమించడంతో నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని, బాటసారులు, వాహనదారులు ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటూ శుక్రవారం కాలనీవాసులు నీటిలో నిలబడి నిరసన ధర్నా చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి బైపాస్ సమీపంలోని హైవే పక్కన సర్వేనెంబర్ 626 పరిధిలో వివేకానంద కాలనీకి వెళ్లే రోడ్డు 40 ఫీట్లు ఉండేదని, ఎన్ఎస్పీ కాల్వ సుమారు 6 నుంచి 12 ఫీట్లు ఉండేదని, ఆక్రమణలకు గురి కావడంతో ఎన్ఎస్పి కాలువ కేవలం ఫీటున్నరకే చేశారని, తద్వారా నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.నీటిలో నిలబడి ధర్నా చేపట్టారు. ఎన్ఎస్పి ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఎన్ఎస్పి కాల్వను కనీసం 6 ఫీట్లు ఉండే విధంగా చూడాలని కోరారు. మున్సిపల్ శాఖ అధికారులు వివేకానంద కాలనీ 40 ఫీట్ల రోడ్డుగా మార్చి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీవాసుల ధర్నాకు ఎన్ఎస్పి, మున్సిపల్ శాఖ అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

రాళ్ల కుప్పను ఢీకొన్న ప్రయివేట్ ట్రావెల్ బస్

తప్పిన పెను ప్రమాదం.. 10 మంది గాయాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు సమీపంలో నార్కట్ పల్లి- అద్దంకి హైవేపై గురువారం అర్ధరాత్రి 2:35 గంటల సమయంలో శుక్రవారం తెల్లరజామున అదుపు తప్పి రాళ్ల కుప్పను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో సుమారు 10 మంది గాయాలపాలై పెను ప్రమాదం తప్పింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు నుంచి సుమారు 35 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్ ప్రైవేట్ బస్, అతివేగం, డ్రైవర్ నిద్ర మత్తులో బస్సు నడపడంతో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ శివారు బస్సు ప్రమాదానికి కారణమైందని ప్రయాణికులు పేర్కొన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న 10 మందికి గాయాలు కాగా వారందరినీ ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స అనంతరం వారందరూ తమ ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బిజినెస్

గూగుల్‌లో 10 శాతం ఉన్నతోద్యోగులకు ఎసరు

వాషింగ్టన్ : టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉన్నతోద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సంస్థలో పని చేసే మేనేజ్‌మెంట్ స్థాయిల్లోని 10 శాతం ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. డిసెంబర్ 18న జరిగిన జరిగిన ఆల్‌హ్యాండ్స్ సమావేశంలో పిచాయ్ మాట్లాడుతూ.. మేనేజర్, డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ స్థానాలలో ఉద్వాసనలు ఉంటాయని స్పష్టం చేశారు.

కొన్ని స్థానాలు పూర్తిగా తొలగించబడ్డాయన్నారు. మరికొన్ని వ్యక్తిగత కంట్రిబ్యూటర్ పాత్రలుగా మార్పు చేయబడ్డాయన్నారు. ఈ పునరుద్ధరణ రెండు సంవత్సరాలుగా కొనసాగుతోందన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా 2023లోనూ 12,000 మంది ఉద్యోగులను గూగుల్ ఇంటికి పంపించింది. ఓపెన్ఎఐ వంటి ఎఐ సంస్థల నుంచి పోటీ పెరుగుతున్న నేపథ్యంలో తన సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పిచాయ్ తాజాగా తెలిపారు.

కరుగుతోన్న విదేశీ మారకం నిల్వలు

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వలు వరుసగా కరిగిపోతున్నాయి. అమెరికా డాలర్‌కు డిమాండ్ పెరగడం.. రూపాయి విలువ పడిపోవడంతో మారకం నిల్వలపై ఒత్తిడి పెరిగింది. ట్రంప్ ఎన్నిక తర్వాత ఇటీవల పడిపోతున్న రూపాయి విలువ కట్టడికి ఆర్‌బిఐ వద్ద ఉన్న డాలర్లను విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 13తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు దాదాపు 2 బిలియన్ డాలర్లు తరిగిపోయి 652.87 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. సెప్టెంబర్‌లో ఆల్‌టైం రికార్డ్ 704.89 బిలియన్లుగా ఉన్న ఫారెక్స్ రిజర్వుల నుంచి 52 బిలియన్లు కరిగిపోయాయి. గడిచిన వారంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ స్థాయిలో 85కు పడిపోయింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం... ముఖ్యంగా విదేశీ సంస్థాగత మదుపర్లు తమ ఈక్విటీలను తరలించుకుపోవడమూ మారకం నిల్వలపై ప్రధానంగా ప్రభావం చూపుతోంది.

ఎంటిఎఆర్ టెక్నాలజీకి రూ.226 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : తమ సంస్థ క్లీన్ ఎనర్జీ, ఎరోస్పేస్ సెగ్మెంట్‌ల నుంచి రూ.226 కోట్ల విలువ చేసే ఆర్డర్‌లను దక్కించుకుందని ఎంటిఎఆర్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందులో బ్లూమ్ ఎనర్జీ నుంచి రూ.191 కోట్లు, రాఫెల్, ఐఎంఐ సిస్టమ్స్, ఐఎఐయ తదితర సంస్థల నుంచి రూ.35 కోట్ల కాంట్రాక్టులను పొందినట్లు శుక్రవారం ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా ప్రాజెక్టులన్నిటినీ ఏప్రిల్ 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు ఎంటిఎఆర్ ఎండి పర్వత్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. క్లీన్ ఎనర్జీ, ఎరోస్పేస్ రంగాల్లో తాము మెరుగైన వృద్ధిని సాధించడానికి విశ్వాసంగా ఉన్నామని.. ఈ రెండు సెగ్మెంట్ లలో మరిన్ని ఆర్డర్లను పొందనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో కెవిబి 209 శాఖలకు విస్తరణ

KVB Karur Vysya Bank
Smart way to bank

నవ తెలంగాణ -హైదరాబాద్ : ప్రయివేటు రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ తెలుగు రాష్ట్రాల్లో 209 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూర్‌లో, తెలంగాణలోని నిజామాబాద్‌లో కొత్త శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ స్థాయికి చేరినట్లు పేర్కొంది. దీంతో దేశంలో తమ నెట్‌వర్క్ 864 శాఖలకు చేరిందని ఆ బ్యాంక్ వెల్లడించింది. 2024-25లో 26 కొత్త శాఖలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. నూతన శాఖల్లోనూ సేవింగ్ ఖాతాలు, డిపాజిట్లు, పొదుపులు, కరెంట్ ఖాతాలు, లాకర్ సౌకర్యాలతో సహా రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందించనున్నట్లు పేర్కొంది.

ఫీజన్‌తో మైక్రోమ్యాక్స్ భాగస్వామ్యం

- స్టోరేజ్ చిప్‌సెట్స్ తయారీలోకి ప్రవేశం



న్యూఢిల్లీ : దేశీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ మైక్రోమాక్స్ తైవాన్‌కు చెందిన స్టోరేజ్ చిప్ కంపెనీ ఫీజన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇరు సంస్థలు మిఫీ పేరుతో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో కృత్రిమ మేధస్సు (ఎఐ)తో కూడిన స్టోరేజ్ చిప్‌సెట్ మాడ్యూళ్లను రూపొందించడంతో పాటుగా తయారు చేయనున్నట్లు మైక్రోమాక్స్ వెల్లడించింది. కొత్తగా ఏర్పాటు చేసిన కంపెనీలో మైక్రోమ్యాక్స్‌కు 55 శాతం, ఫీజన్‌కు 45 శాతం వాటా ఉంటుందని మైక్రోమాక్స్ వ్యవస్థాపకులు రాహుల్ శర్మ తెలిపారు. ఎస్ఎఎస్‌డి కంట్రోలర్, ఎస్ఎఎస్‌డి స్టోరేజ్ టెక్నాలజీలలో ఫీజన్ అగ్రగామిగా ఉంది.

ద్రావిడ్‌తో సిగ్నిఫై రికార్డ్ క్యాంపెయిన్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ లైటింగ్ ఉత్పత్తుల కంపెనీ సిగ్నిఫై భారత క్రికెటర్ రాహుల్ ద్రవిడ్‌తో రూపొందించిన 'హమ్ రాతోం మే సూరజ్ ఉగాతే హై' క్యాంపెయిన్‌కు విశేష ఆధారణ లభించినట్లు ఆ కంపెనీ తెలిపింది. డిజిటల్ మార్కెటింగ్‌లో 20 కోట్ల పైగా ప్రశంసలను అందుకున్నట్లు పేర్కొంది. టివి ఛానళ్లు, సోషల్ మీడియాల, బహిరంగ ప్రకటనల్లో గణనీయమైన ప్రభావం చూపిందని సిగ్నిఫై గ్రేటర్ ఇండియా ప్రతినిధి నిఖిల్ గుప్తా తెలిపారు.

రెడ్ రేయాన్‌తో వండర్లా జట్టు

నవ తెలంగాణ -హైదరాబాద్ : అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్క్ చెయిన్ అయిన వండర్లా హాలిడేస్ డైనమిక్ యువతరం ప్రాధాన్యతలకు అనుగుణంగా మస్కట్ చిక్కూని ఉత్తేజకరమైన కొత్త అవతార్‌లో ఆవిష్కరించినట్లు తెలిపింది. దీని కోసం ప్రపంచ ప్రఖ్యాత సిజిఐ స్టూడియో రెడ్ రేయాన్ సహకారం అందించినట్లు తెలిపింది. కొచ్చి పార్కులో తొలుత ప్రదర్శించిన ఈ షోకువండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఎండి అరుణ్ కె. చిట్టిలపిల్లి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి, కొచ్చి పార్క్ హెడ్ ఎం.ఎ. రవికుమార్, రెడ్ రేయాన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాల్వో ఫాలికా హాజరయ్యారు. ఈ చిత్రం బెంగుళూరు, హైదరాబాద్‌లోని వండర్‌లా అమ్యూజ్‌మెంట్ పార్క్‌లలో ప్రదర్శించబడుతుందని ఆ సంస్థ తెలిపింది.

రాష్ట్రంలో టికెఎం గ్రామీణ మహోత్సవ్

నవతెలంగాణ : తమ డీలర్ భాగస్వాములతో కలిసి తెలంగాణ గ్రామీణ మహోత్సవ్‌ను నిర్వహిస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తెలిపింది. కస్టమర్ రీచ్, కనెక్షన్‌ని పెంపొందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, తమ అధీకృ డీలర్‌ల సహకారంతో దీన్ని నిర్వహిస్తోన్నట్లు వెల్లడించింది. డిసెంబర్ 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఈ క్యాంపెయిన్‌లో టొయోటా తన సమగ్రమైన ఉత్పత్తులు, సేవలను వినియోగదారులకు చేరువ చేస్తోందని పేర్కొంది. అమ్మకాలు, సర్వీస్ (టొయోటా సర్వీస్ ఎక్స్‌ప్రెస్ ఆఫర్ కార్ సర్వీస్), యూజ్డ్ కార్ సొల్యూషన్‌లు (కార్ ఎక్స్‌ఛేంజ్ ఆఫర్‌లు) వాహనాలతో పాటు రూ.10,000 వరకు ప్రత్యేక స్పాట్ బుకింగ్ ప్రయోజనాలతో కూడిన సమగ్ర అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిందని తెలిపింది. కారు మోడళ్లను బట్టి రూ.98,500 నుంచి రూ.1,38,000 వరకు ప్రయోజనాలు అందిస్తోన్నట్లు పేర్కొంది.

జీతాలకు నిధుల్లేవ్



ఆర్థిక ఇబ్బందుల్లో మున్సిపాల్టీలు

- పట్టణ ప్రగతి నిధులు రాక 20 నెలలు
- పెండింగ్‌లో కాంట్రాక్టర్ల బిల్లులు
- ఆదాయం తక్కువ- ఖర్చు ఎక్కువ
- మున్సిపాల్టీటీ ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని మున్సిపాల్టీటీలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరుకున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల మున్సిపాల్టీల ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ అవుతుండటంతో స్థానికంగా జీతాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా అభివృద్ధి కుంటుపడింది. 2019 తర్వాత మున్సిపాల్టీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీని ప్రభుత్వ ఖాతాలో వేసుకుంటోంది. అదేవిధంగా జీఎస్టీ వచ్చాక నిధులు తగ్గాయి. దీంతో మున్సిపాల్టీలకు నేరుగా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమయ్యాక.. విడుదల చేసే విధానం వచ్చింది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్న మున్సిపాల్టీల సంఖ్య కంటే అదనంగా మేజర్ గ్రామ పంచాయతీలను మున్సిపాల్టీలుగా చేశారు. అదేవిధంగా పలు గ్రామాలను మున్సిపాల్టీలలో విలీనం చేశారు. పట్టణ ప్రగతి కింద నిధులు మంజూరు చేసేవారు.. అవి కొన్ని నెలలుగా నిలిచిపోయాయి.. అభివృద్ధి కుంటుపడింది.

నిధులు ఇలా..

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 14వ, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌లను పట్టణ ప్రగతి గ్రాంట్‌లతో కలిపి ఫిబ్రవరి 2020 నుంచి మున్సిపాల్టీలకు నెలవారీ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేస్తూ వచ్చింది. ఈ నిధుల నుంచి డంపింగ్ యార్డ్‌లు, పబ్లిక్ మరుగుదొడ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫుట్‌పాత్‌లు, నీటి సరఫరా లైన్‌లు, పచ్చదనం పెంపు, శ్మశాన వాటికలు తదితర మౌలిక వసతులు చేపట్టారు. పై పనులు పూర్తి కాగానే జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ల అనుమతితో మున్సిపాల్టీలలో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలు, ఇతర పనులు చేసుకునే అవకాశం ఉండేది. ఇదే విషయమై పురపాలక సంచాలకులుగా గతంలో పనిచేసి రిటైర్మెంటైన ఎన్.సత్యనారాయణ రివ్యూ సమావేశంలో చెప్పారు. దీంతో పలు మున్సిపాల్టీలలో వచ్చిన ఆదాయంతోపాటు రాబోవు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు పెద్దఎత్తున పనులు చేయించారు. కానీ 20 నెలల నుంచి మున్సిపాలిటీలకు పట్టణ ప్రగతి నిధులు మంజూరు కాకపోవడంతో రూ.లక్షల్లో కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని మున్సిపాల్టీలలో కరెంట్ బిల్లులు, వీధి దీపాలు మెయింటనెన్స్ చేసే ఈఈఎస్ఎల్ పేమెంట్‌లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల చెల్లింపులు నిలిచిపోయాయి. పీఎఫ్, ఈఎస్ఐ కూడా చెల్లించని పరిస్థితి నెలకొంది.

అసలు మున్సిపాల్టీ ఆదాయం ఎటు పోతున్నది ?

2018 వరకు కూడా మున్సిపాల్టీలకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, స్టాంపు డ్యూటీ (రిజిస్ట్రేషన్‌పై పన్ను) ఎంక్రోచ్‌మెంట్ పన్ను, ఎంటర్‌టైన్‌మెంట్ పన్ను, వాల్యూయేషన్ వేషన్, బర్త్, డెత్ సర్టిఫికెట్స్ జారీ ఫీజు, ఓనర్‌షిప్ సర్టిఫికెట్స్ జారీ ఫీజులు, భవన నిర్మాణం అనుమతి ఫీజులు, లేఅవుట్ ఫీజులు, మడిగెల అద్దెలు, ఖాళీ స్థలాలపై పన్ను విధించి మున్సిపల్ సాధారణ నిధుల కింద ఆదాయం సమకూర్చుకునే వారు. ఈ నిధులకు సరిపడా సిబ్బందిని నియమించుకొని వారికి జీతభత్యాలు, పారిశుధ్య నిర్వహణ మెయింటనెన్స్, మౌలిక వసతులు, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే వారు. కానీ 2019 నుంచి మున్సిపాల్టీలకు రావాల్సిన స్టాంపు డ్యూటీని ప్రభుత్వం ఇవ్వకుండా నేరుగా ప్రభుత్వ అకౌంట్‌లో జమ చేసుకుంటోంది. అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖ నుంచి రావాల్సిన ఆదాయం జీఎస్‌టి వచ్చాక మున్సిపాల్టీలకు రూపాయి కూడా రావడం లేదు. 2019లో రూపొందించిన కొత్త చట్టం వల్ల మున్సిపాల్టీ నుంచి ఎలాంటి ధృవీకరణ పత్రాలు జారీ కావడం లేదు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు నేరుగా మీసేవ అకౌంట్ల ద్వారా ప్రభుత్వ అకౌంట్‌లో జమ అవుతున్నాయి. నేరుగా ఇచ్చే భవన నిర్మాణం అనుమతులను టీఎస్‌బిపాస్ విధానాన్ని ఏర్పాటు చేసి ప్రయివేట్ ఏజెన్సీకి అప్పజెప్పారు. వారి నుంచి మున్సిపాలిటీలకు ఫీజులు సకాలంలో జమ కావడం లేదు. అది కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీఎస్‌బిపాస్ హైదరాబాద్ వారి అకౌంట్‌లో జమైన తర్వాత మెయింటనెన్స్ ఖర్చులు, ట్యాక్స్‌లను మినహాయించుకుని మున్సిపల్ అకౌంట్లలో జమ చేస్తున్నారు. ఔనేటికీ కొన్ని మున్సిపాల్టీల నుంచి భవన నిర్మాణాలు ఎన్ని ఇచ్చారు? ఎంత ఆదాయం మున్సిపాల్టీలకు పేమెంట్ చేశారన్న దానికి లెక్కాపత్రం లేని పరిస్థితి. అసలు మున్సిపాల్టీలలో ఎన్ని భవనాలకు అనుమతి ఇచ్చారు.. ఎంత ఆదాయం ప్రభుత్వ అకౌంట్లలో జమ అయింది.. మున్సిపాలిటీ అకౌంట్‌లో ఎంత జమ చేస్తున్నారో అనే వాటికి లెక్క లేదు. దీని వల్ల ప్రభుత్వం ఇచ్చే నిధుల మీదనే మున్సిపాల్టీలు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి పన్ను, నల్లా బిల్లుల వసూలులో కూడా ఆశించిన ఆదాయం మున్సిపాల్టీలకు రావడం లేదు.

సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో సూర్యాపేట మున్సిపాలిటీలో 20 నెలల నుంచి పట్టణ ప్రగతి నిధులు నిలిచిపోయాయి. నెలకు రూ.46 లక్షల చొప్పున 20 నెలలకు రూ.9 కోట్లా 20 లక్షలు విడుదల కావాల్సి ఉంది. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్‌లు నేరుగా మీ సేవ అకౌంట్‌ల ద్వారా ప్రభుత్వ అకౌంట్‌లో జమ కావడంతోపాటు, భవన నిర్మాణ అనుమతులను టిఎస్ బిపాస్ విధానంతో ప్రయివేట్ ఏజెన్సీకి అప్పజెప్పడంతో మున్సిపాలిటీలకు ఫీజులు సకాలంలో జమ కావడం లేదు. ఒకప్పుడు సూర్యాపేట మున్సిపాలిటీలో ఉద్యోగులు, సిబ్బంది, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు నెల మొదటి తేదీనే జీతాలు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం సకాలంలో జీతభత్యాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం వెంటనే రూ.9.20 కోట్లు విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతికి సంబంధించిన నిధులు రూ.9.20 కోట్లు విడుదల చేయకపోవడంతో సూర్యాపేట మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జీతభత్యాలకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన పనులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపి వేయడంతోపాటు కొత్తగా నిధులు మంజూరు చేయకపోవడంతో సంవత్సరం నుంచి అభివృద్ధి నిలిచిపోయింది.

మున్సిపల్ చైర్‌పర్సన్
పెరుమాళ్ళ అన్నపూర్ణ

నాణ్యత లేని పనులు..

పట్టణాల్లో వివిధ నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు సీసీ, బీటీ రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టుల నిర్మాణంలో నాణ్యత లోపించి వేసిన రోడ్లు ఒకటి రెండేండ్లలోపే గుంతల మయంగా మారి కంకరతేలుతున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు పర్సంటేజీలపై చూపుతున్న శ్రద్ధ పనుల నాణ్యతలో చూపడం లేదనే విమర్శలు ప్రతి మున్సిపాలిటీలోనూ వినిపిస్తున్నాయి.

మున్సిపాల్టీల ప్రధాన ఆదాయం, ఇంటి పన్ను, నల్లాబిల్లుల వసూలు, ఇంటి నెంబర్ జారీలో రెవెన్యూ అధికారుల చేతివాటంతో ఇంటి పన్ను తక్కువ వేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న పరిస్థితి నెలకొంది. ఆన్‌లైన్‌లో ఆశించిన అన్ని గృహాలను నమోదు చేయకుండా ట్యాక్స్‌లను వసూలు చేసి తమ జేబులలో వేసుకుంటున్నారన్న ఆరోపణలొస్తున్నాయి. రాష్ట్రంలోని చాలా మున్సిపాల్టీలలో అకౌంట్స్ విభాగంలో చైర్మెన్, కమిషనర్ల ఒత్తిళ్లతో ఫైల్స్ లేకున్నా చెక్కులు డ్రా చేసుకుంటున్నారు. ఇవన్నీ ఆడిట్‌లో కనిపించకుండా మ్యానేజ్ చేస్తూ ఆదాయానికి గండికొడుతున్నారు.


పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల అలసత్వం, సరిపడా సిబ్బంది లేకపోవడం ఇబ్బందులకు దారి తీస్తోంది. ఇందులోనే ఉన్న సిబ్బంది తోనే ప్రజాప్రతినిధులు, అధికారులకు సంబంధించిన పనులు చేయిస్తున్నారు. దీంతో సిబ్బంది తక్కువై పారిశుధ్యం పడకేస్తోంది.

ఇదిగాక జిల్లా స్థాయిలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ కార్యక్రమాలకు మున్సిపల్ సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. వార్డులు పెరిగినా సరైన సిబ్బంది లేకపోవడం వల్ల కూడా పనులు చేయించలేని దుస్థితి నెలకొంది.

ఆరేండ్లు.. ఆరు విడతలు


- అమరావతికి ప్రపంచబ్యాంకు రుణం
- తొలి విడతగా రు. 348 కోట్లు
- ఆరునెలలకోసారి క్షేత్రస్థాయి తనిఖీలు
- అవసరమైతే ఎప్పుడైనా పనుల పరిశీలన



అమరావతి: రాజధాని అమరావతి నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు ఇస్తున్న 800 మిలియన్ డాలర్ల రుణాన్ని ఆరు విడతల్లో ఆరు సంవత్సరాలపాటు ఇవ్వనుంది. ఈ మేరకు సిఆర్‌డిఎతో కుదుర్చుకున్న ఒప్పంద వివరాలను తాజాగా విడుదల చేసిన నివేదికలో ప్రపంచబ్యాంకు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం తొలివిడతగా 348 కోట్ల రూపాయలు (41 మిలియన్ డాలర్లు)ను ప్రపంచబ్యాంకు విడుదల చేయనుంది. 2025 జనవరి నెలలో ఈ మొత్తం విడుదల కానున్నట్లు సిఆర్‌డిఎ వర్గాలు తెలిపాయి. నిధులు విడుదల ప్రారంభమైన తరువాత ప్రతి ఆరు నెలలకోసారి ప్రపంచబ్యాంకు బృందం క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేస్తుంది. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయో లేదో పరిశీలిస్తుంది. అవసరమని భావిస్తే ప్రపంచబ్యాంకు బృందం ఎప్పుడైనా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు. తొలి విడత నిధుల ఖర్చుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నివేదికతో పాటు కన్సల్టెన్సీ నివేదిక, ఆడిట్ రిపోర్టులను పరిశీలించిన అనంతరం సంతృప్తి చెందితేనే మలి విడత నిధులు విడుదల చేయనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. 2026లో 849కోట్ల రూపాయలు(100 మిలియన్ డాలర్లు), 2027లో 1,121కోట్లు (132 మిలియన్ డాలర్లు) 2028లో 185 మిలియన్ డాలర్లు, 2029లో 218 మిలియన్ డాలర్లు, 2030లో 123 మిలియన్ డాలర్లను ప్రపంచబ్యాంకు విడుదల చేయనుంది. ప్రతి ఏటా డిసెంబరు 31వ తేదీన నివేదికలు కచ్చితంగా బ్యాంకు ప్రతినిధులకుగానీ, లేదా వారి కోసం నియమించిన కన్సల్టెన్సీలకు గానీ అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. తాజా ఒప్పందాన్ని ఎట్టి పరిస్థితుల్లో రద్దు చేసుకోవడంగానీ, మార్చుకోవడంగాని జరగదని నిబంధనల్లో పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి మొత్తం ఆపరేషనల్ కాస్ట్ 1784 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. దీనిలో ప్రపంచబ్యాంకు 800 మిలియన్ డాలర్లు, ప్రపంచబ్యాంకేతర గ్రూప్ 800 మిలియన్ డాలర్లు ప్రభుత్వం 184 మిలియన్ డాలర్లు సమకూర్చనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ నిధులను అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎడిసిఎల్) ద్వారా ఖర్చు చేయనున్నారు. పర్యవేక్షణ కూడా ఈ సంస్థే చేయనుంది.

సహకార రుణాలకూ ఇకెవైసి ?

- సచివాలయ ఉద్యోగులకు బాధ్యతలు !



అమరావతి : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్)లో రుణాలు (బెనిఫిషియర్స్) తీసుకున్న లబ్ధిదారులకు ఇకెవైసిని ప్రభుత్వం తప్పనిసరి చేయనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఎంప్లాయి మొబైల్ అప్లికేషన్ యాప్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇకెవైసి మ్యాన్యువల్‌ను ఎప్పటి నుంచి అమల్లోకి తేవాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుందని తెలిసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకే ఈ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచిఆదేశాలు అందిన వెంటనే సచివాలయ ఉద్యోగులు ఇకెవైసి మొబైల్ యాప్‌లో నమోదుచేసే ప్రక్రియను ప్రారంభిస్తారని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50లక్షల మంది వరకు మ్యాపింగ్ కాక మిస్సింగ్ కింద ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అటువంటి వారినందరినీ ప్రభుత్వం హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని ఇప్పటికే గ్రామ ,వార్డు సచివాలయాల శాఖ ఆదేశించింది. తాజాగా సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్న లబ్ధిదారులను ఇకెవైసి చేయడం ద్వారా ఆయా రైతులు ఏయే బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు? సంబంధిత రైతుకు ఎంత విస్తీర్ణం భూమి ఉంది? ఆయా రైతులు బిపిఎల్‌కు లోబడి ఉన్నారా? అంతకంటే ఆదాయం మించి ఉన్నారా? అనే అంశాలు కూడా తెలుస్తాయని చెబుతున్నారు.

ధాన్యం సేకరణలో పొరపాట్లు సహించం

రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ సీఎం చంద్రబాబు

- పంటల నిల్వకు సెలోన్ సిస్టం తెస్తాం
- ఆర్ఎస్‌కె, రైస్ మిల్లుల పరిశీలన
- రెవిన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణ



విజయవాడ : ధాన్యంసేకరణలో పొరపాట్లను సహించబోనని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను హెచ్చరించారు. 'రైతు సేవా కేంద్రానికి ఇప్పుడు చెప్పి తనిఖీకి వచ్చాను, ఇకపై చెప్పకుండా తరచూ తనిఖీలు చేపడతాను' అని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ధాన్యాన్ని మిల్లులకు తోలిన రైతులకు రెండు, మూడు గంటల్లోపు నగదును వారి ఖాతాల్లో జమ చేయడానికి ప్రయత్నిస్తామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని చెప్పారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గంగూరులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ధాన్యం విక్రయించిన రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వెంకటాద్రి రైస్ మిల్లును పరిశీలించారు. రైతు సేవా కేంద్రం, రైస్ మిల్లులోని రెండు మాయిశ్చర్ మిషన్ల మధ్య 0.4 తేమ శాతం వ్యత్యాసాన్ని గుర్తించారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ దళారుల జోక్యం లేకుండా చేయడానికి రైతు సేవా కేంద్రాల ద్వారా ఎకరాకు 40 సంచుల ధాన్యం కొనాలనే నిబంధన పెట్టామన్నారు. క్షేత్రస్థాయిలో ఇంతకన్నా ఎక్కువ పండించినా రైతుల నుంచి కొనుగోలు చేయాలని పౌర సరఫరాల కమిషనర్ వీరపాండ్యన్‌కు సూచించారు. బుడమేరు ముంపునకు గురైన పొలాల్లో పండిన ధాన్యాన్ని ఆర్ఎస్‌కెల్లో కొనడం లేదని మీడియా ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్ బాలాజీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిహారం ఇచ్చిన భూముల్లో ధాన్యం సేకరించడం లేదని చెప్పడంతో, ఆ భూముల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్మిన రైతులకు నెలల తరబడి నగదు అందక అవస్థలు పడ్డారన్నారు. ప్రస్తుత సీజన్లో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో 24 గంటలల్లోపు నగదు జమ చేస్తున్నామని, ఇప్పటి వరకు 3,20,703 మంది రైతుల నుంచి 21,04,233 టన్నుల ధాన్యం సేకరించి 93 శాతం మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపు రూ.4,730 కోట్లు జమ చేశామని తెలిపారు. తేమ శాతంలో వ్యత్యాసం సమస్యను పరిష్కారిస్తామన్నారు. యంత్రాలతో నూర్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు డ్రయర్ రైస్ మిల్లులు 23 శాతం మాత్రమే ఉన్నాయని, రాబోయే రోజుల్లో డ్రయర్లను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండించిన పంటలను నిల్వ చేసుకుని అమ్ముకునేందుకు అవకాశం కల్పించడానికి సెలోన్ సిస్టం రైతులకు అందుబాటులో తీసుకొస్తామన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం
తప్పుల్లేకుండా రీ సర్వే

22ఎ జాబితాలో చేరిన భూములతోపాటు ఇతర భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. కంకిపాడు మండలం ఈడుపుగల్లులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1-బి రిజిస్టర్‌తోపాటు 22 జాబితాలను పారదర్శకంగా ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం భూకబ్జాతో మొదలు పెట్టి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. 16,816 గ్రామాలకుగాను 6,698 గ్రామాల్లో తప్పుడు రీ సర్వే నిర్వహించడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. ప్రజల ఆస్తికి రక్షణ కల్పించేలా, కబ్జాలు, ఆక్రమణలకు అవకాశం లేకుండా ల్యాండ్ గ్యాబ్రింగ్ యాక్టును తీసుకొచ్చామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుల్లో ఇప్పటి వరకు 2,79,148 మంది ఫిర్యాదులు చేశారని తెలిపారు. తప్పులకు ఆస్కారం లేకుండా భూముల రీ సర్వే నిర్వహించి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తామన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందుతున్న ఫిర్యాదుల్లో 65 శాతం రెవెన్యూ అంశాలపైనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు నాదెళ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, పలువురు ఎంఎల్ఎలు, అధికారులు పాల్గొన్నారు.